R. No. M. 3152
LICENCE NO. 4.

Estd. 1930

జమీన్ రైతు

THE ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY. NELLORE. (S. I.)
సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 19 | సంచిక 7 | శుక్రవారం — 13-2-48 — నెల్లూరు | వెల 0-2-0

మహాత్మా ప్రయత్నంతో కొన్ని సంస్థానాలకు జోక్యమున్నదా?



మహాత్ముని హత్యానేరం తరువాత తుల్యనిధి సమూలంగా పెకలించివేయడంలో ఇండియా ప్రభుత్వము స్థిరసంకల్పంతో త్వరగా పనిచేసింది. మతోన్మాదాన్ని అరికట్టడానికి మతాలవారిమధ్య సౌహార్దం పెంపొందించడానికి గాంధీగారిమరణం ఒక గొప్ప శక్తిగా పనిచేసింది.

ఈ కుట్రవిషయంలో కొద్దికొద్దిగా వివరాలు తెలుస్తున్నవి. నోట్సే పూనానుంది బయలుదేరి కొత్తదిల్లీ వెళ్ళకా వార్ధాకువచ్చాడని, వార్ధానుంది నాగపూరుకు వచ్చాడనికూడా తెలుస్తున్నది. నాగపూరులోని ఒక కాలేజీలోని ఆర్. యస్. యస్ విద్యార్థులతో ఆకాశేషి హాస్టలులో రహస్యంగా సంభాషించుట బట్టి కొంతసామ్మునుకూడ వసూలుచేశాడట. జనవరి 25 తేదీవ ఆదివలనే రాష్ట్రీయస్వయంసేవకసంఘ అగ్రికాయకుల రహస్యసమావేశం జరిగిందని, ఈసమావేశంలో గాంధీజీని ఎవరు హత్యచేయాలన్న విషయాలు రాగా ఈరకం లాటరీవేయడానికి నిర్ణయించి లాటరీ వేయగా వామనారావుగోడ్సే పేరువచ్చిందనీ వెంటనే ఆతడు బయలుదేరాడని కలక్ దినపత్రిక నాగపూరు విలేకరి తెలియజేశాడు.

జనవరి 20 తేది గాంధీజీమీద బాంబువిసిరిన మదన్‌లాల్ పాకిస్థానీయుడని వచ్చిన ఒకకారణాన్ని హత్యజరిపడానికి చేసిన కుట్రవివరాలు కనుగొనవానికి ఇతనిని బొంబాయికితీసుకొనివచ్చారు.

ఇండియాప్రభుత్వంలోనేగాక కాంగ్రెసు నాయకులందరిని హత్యచేయడానికి దేశవ్యాప్తంగా ఏర్పరిచినకుట్రను రహస్యపరిశోధనని కాశ్మీరు తాపీ తీకారనికూడా తెలుస్తున్నది. ఇండియానుంది పరారయిన పెద్దమంది హిందూమహాసభ, ఆర్. యస్. యస్. విద్యారథులుకొన్ని సంస్థానాలలో రక్షణ యిప్పించుకుంటున్నారనికూడా వార్తావర్గాలవారు ఈ కుట్రలోని ఇండోరు, గ్వాలియరుసంస్థానాలలో సంబంధాలున్నవని ఆల్వార్‌సంస్థానంలో గాంధిహత్యకు బహిరంగవ్యాపారం జరిగిందని వ్యాకటితమైనది. ఈ ఆల్వార్‌సంస్థానం దిల్లీకి నూరుమైళ్ళ దూరములో వున్నది ఈసంస్థాన విద్యామంత్రి కాంగ్రెసుకు బహిరంగవ్యతిరేకి డా॥ యస్. కె. బరేగారు ఆర్. యస్. యస్. కు ఈసంస్థానం ముఖ్యస్థావరం. రాజకీయాధికారం ఆల్వారుమహారాజాను, బరేగారివి సంస్థానంలోకి వెళ్ళరాదని పరిమిత బరిగేవరకు బరే దిల్లీపరిపాలనాధికారులే వుండాలని వుత్తర్వులు జారీ చేశాడు. బరేను విద్యాధికారినుండి బర్తరపచేస్తున్నట్లుగా ఆల్వార్‌మహారాజా ప్రకటించాడు. ఈనిర్ణయానికి వచ్చేముందు పాటియాలా, బికనీరు, గ్వాలియరు సంస్థానాధిపతులతోను వల్లభాయిపటేలు సంప్రదించినట్లు వార్తలు వచ్చినవి. ఈవంచనాధికారం వలనగా గాంధీజీ హత్యకు ఆల్వార్‌సంస్థానంతో రాష్ట్రీయ స్వయంసేవకసంఘం కుట్రజరిపి వుండవచ్చునని వారాకార్య కలాపాలను సంస్థానప్రభుత్వం బోధపరుస్తూనో వుండవచ్చునని లేదా వారివల్ల బొడాక్షిణ్యం వహించి వుండవచ్చునని వ్యాఖ్యానించున్నది.

భారత ప్రధానమంత్రివారు రహస్యపూచీగూడా ఆర్. యస్. యస్. కార్యకర్తలూనటు సంస్థాన ప్రభుత్వం మద్దతు యిస్తున్నారనే కారణాన ఆ సంస్థాన రాజ్యాంగాన్ని రద్దుపరచుకొన్నట్లు పిల్లి వరి 11 వ తేది ఒక వార్తాప్రకటనలో తెలియజేశారు

• • •

అకాలినాయకుడు మాస్టరు తారాసింగ్ అదృశ్యమైనారు. ఈయని అకస్మాత్తుగా యీ విధంగా అదృశ్యంకావటానికి తూర్పుపంజాబు భవిష్యత్తుకు ఏంజరిగిన అతి ముఖ్యకార్య వ్యాపారం నొకదానిని కయారుచేయడమే కారణమై వుండవచ్చునని తెలుస్తున్నది.

• • •

దిల్లీలో రక్షణవ్యాప్తులు మరింతబలవర్చబడ్డాయి. ఇండియామంత్రిత్వ గృహోదకు సాయుధ పైనిక బలం కావలా వుంచబడెను.

• • •

దేశంలో పెరిగిపోతున్న విద్వేష దౌర్జన్యశక్తులను నిర్మూలించివేయ్యాలన్న ఇండియావిధుత్వం తన నిశ్చయంమేరకు పరిశుద్ధచర్యగా ఆర్. యస్. యస్ ను నిషేధించింది. ముస్లిం నేషనల్ గార్డ్సును కాశ్మీర్లనుకూడా నిషేధిస్తూ ప్రకటించింది. ఈ వుత్తర్వును అనుసరిస్తూ దేశంలో సంచలోట్ల పోదాలు, అరెస్టులు జరిగాయి. ఇండియాలోని ముస్లింలీగు కార్యకర్తలు ఇప్పాయిత్ విధుర్వపుత్రి ర్యాలను తిరస్కరించమని ముస్లిములకు విజ్ఞప్తి చేశారు.

• • •

సోషలిస్టులమీద నర్దార్ పటేలుచేసిన ఏమర్పులను సమర్థిస్తూ జయప్రకాష్‌నారాయణ, కమలాదేవి చటోపాధ్యాయ, రామమనోహర్‌లోహియాగారలు ఫిబ్రవరి 6 వ తేది ఒక ప్రకటన చేశారు. పార్టీ విధ్వంసకాలకోసం గాంధి మండా నంతరం ఏర్పడ్డ పరిస్థితిని వుపయోగించుకొంటున్నారన్న అభియోగానికి ఆ ప్రకటనలో వారు ప్రత్యుత్తరమిచ్చారు. నర్దార్ పటేలనుగురించి వారు ఆ ప్రకటనలో "అయన ప్రభుత్వంలో అనివార్యంగా వుండితీరవలసిన వ్యక్తి. దేశశ్రేయస్సు కొరకు అయిన పండిట్ నెహ్రూ వుభయులాకంనీ

ఆసేతు హిమాచల పర్యంతం

మరొక తీర్మానంచేసింది. ఈస్మారకనిధి వసూలు సందర్భంలో నమునితమైన చర్య తీసుకోడానికి రాష్ట్రపతికి అధికారమిచ్చారు వ్యక్తిగతంగా రానే ఈ విధికి 2000 రూపాయలు విరాళమిచ్చారు.

• • •

గాంధీజీ సంహారాన్ని అనుసరించి సరిహద్దుల విషయమై ఒక సమాధానానికి వచ్చి, తమ ఒడంబడికను అందియాప్రభుత్వానికి తెలియజేశామని త్వరలో పాకిస్థాన్ ప్రధానమంత్రి లియాకత్ అలీఖాన్ ప్రకటించాడు.

• • •

కాశ్మీర సమావేశాలలో పరిష్కారమయ్యే సూచనలంగుపడుటలేదు. కాశ్మీరంపై చర్చ గురువారం

మహాత్మా లాలు అపూర్వవరుగా తిరిగినాడు.

—(•)—

ఏ కొందరో జాతిగా జరుగుతున్నటువంటి కుట్రపరిణామాల కొత్త పరిణామము మహాత్మాలాలు అపూర్వవరుగా తిరుగుట. పరిణామాలోని రహస్య అధ్యాయాలు పూర్తి అవుతూవుండడంతోనే హిందూనాయకులోని అతివాదులుచేత నడుపబడేటువంటి ఒక హిందూ సేవయొక్కకార్యం గాంధీహత్య అనేభావం అందరిలో బలపడ్డం అవుతున్నది. ఈ కుట్రకు కొందరు సంస్థానాధిపతులు, పెట్టుబడిదారులు సహాయం చేశారనటకూడా తెలుస్తున్నది.

లేకుండా వాయిదావేయమని మన ప్రతినిధివర్గం కోరినప్పట్లు అధికారికార్యాలు తెలియచున్నది ప్రతినిధివర్గం ఢిల్లీకి తిరిగిరానున్నది. ఇది అల్లాంటగా మాండ్యంగావుండిన కాశ్మీర యుద్ధరంగంలోనుంది మరం రణసనాదాలు వినవచ్చుచున్నవి.

• • •

నైజాం మరం తన రాజకీయ సలహాదారు సర్ వాల్టర్ మాంక్టన్‌ను పిలిపించి విశ్వాసం వినాడు. ఇనుమడించుచున్న బొంబాయిగడి నైజాం ఎదలో దడబుట్టించిందికాబోలు. వరంగల్, మహబూబునగరం, రాయచూరు, ఔరంగాబాదు, నల్లగొండ జిల్లాలలో ప్రభుత్వం పూర్తిగా స్తంభించినది. ప్రభుత్వపు కార్యాలయాలు పూర్తిగా కాకుండ్యే చేతుల్లోవున్నట్లున్నది. వ్యవసాయం విడుపు దోపిడీ చేయడమే వారి కర్తవ్యముగా సున్నట్లున్నది. వరంగల్లు జిల్లాలో మధిర, ఖమ్మం, మానికోట, తాలూకాలంలో గ్రామాలనంతా దోపిడీచేయడం, పరశురామప్రీతి గావింపరం స్త్రీల మానభంగం చేయడం నిత్యకృత్యమైనాయనున్నవి. మోటారుకార్ల రవాణావిషయంలో మద్దాలను బొంబాయి ప్రభుత్వాధికారులు గలిగించుచున్నవని నైజాం ప్రభుత్వం తెలియజేశారు.

• • •

గాంధీజీని శాంతిప్రభుత్వ మంత్రిత్వమను, ప్రధాని కాంగ్రెసునాయకులను హత్యచేయడానికి జరిగిన కుట్రను దర్యాప్తుచేస్తున్న అధికారులలో కాశ్మీరుకెందిన ఒకప్రత్యేకోద్యోగి ఫిబ్రవరి 10 తేదీ పూనా, సివార్లలో ఒక ఆయుధాగారాన్ని కనుగొన్నాడు. కుట్రకు సంబంధించిన ఒక ముఖ్యవ్యక్తి వీరలోని ఆశ్రమంలో దొరికినది.

• • •

తమిళరాష్ట్రనిర్మాణం విషయమై నెహ్రూ కాంగ్రెసు సంఘసంస్థలలోయున్న తమిళనాయకవర్గానికి అందరి రాష్ట్ర ప్రతినిధులతో నెహ్రూ ఏర్పాటుచేసిన ఒకసమావేశం నిన్నటికి వాయిదాపడింది. ఆ వాయిదాకు కారణం ఏమనగా ఆంధ్రకాంగ్రెసు నాయకులు

తిలక్
విస్కీ
ఇంగువ
వెల పౌను రు 2-14-0 లు
గడియారం మార్కు
కర్పూరం
మెంతాల్
వాముపువ్వు
పచ్చకర్పూరం
సరీసుధరలకు-
హోల్ సేల్‌గాను
రీటెయిలుగాను
సప్లయిచేయబడును
★
గోపాల్ జీ చాంప్‌షీ & కో
30, గోవిందప్పనాయక వీధి,
జి. టి. మద్రాసు.

కుష్ఠు ★ బొల్లి
మహారోగములకు గ్యారంటీ చికిత్స. జాబులాగు
ఉచితము. డా॥ యమ్. సుబ్బారెడ్డి & కో.,
గోపాలపురం తూ॥గో॥(via) తణుకు M.S.M.

జీవమిత్ర సీసా 1-కి రు. 1—8—0
సర్వనైన యింద్రియములు గట్టిపర్చి బలము
కాంతి వీర్యవృద్ధి సంభోగశక్తి నిచ్చును.
యమ్. వి. శాస్త్రి అండ్ కో,
ముప్పవరంపోస్టు. (వయా) ఒంగోలు.

శాస్త్రీయ ఆయుర్వేద
పేటెంటు ఔషధములకు..
క్షీరసముద్రం ఫార్మసీ
రాజమండ్రి

నయము లేదన్నవారికి
రు 100 లు బహుమానం
Hydrocele Cure
❋
— ఆపరేషన్ లేకుండా —
బుడ్డలు, వరిబీజములు, అండవాతములు,
మొలలవ్యాధి గ్యారంటీగా బాగుచేయబడును.
యేలాటి సందేహంలేదు - పథ్యంలేదు.
డా॥ యమ్. వెంకట్రాయులు బ్రదర్సు I. M. P
డోర్ నెం 175 రు బ్రహ్మసింగమ్మాసుల ఎదుట,
హాస్పిటల్‌రోడ్డు, సంతపేట - నెల్లూరు.

దంతరోగాలన్నిటికి
దంత చికిత్సలకుగాని – పండ్లు
కట్టుటకుగాని వీరిని చూడండి
★
డాక్టర్. యమ్. కె. రావు
కోమలవిలాస్ మిద్దెమీద.
ట్రంకురోడ్డు — నెల్లూరు

అశ్రుతర్పణం

గాలుమ జంపుకొన్నది యభాగ్యపు హైందవజాతి. మావిపో
దీ బలితంపు దుర్వ్యధ మిరెన్ని యుగంబులకైన. అయ్యయో
యీ పెదిరంపు నావమున కెయ్యది దిక్కు? పురా హెరహింసకే
లోబడి పోయెనే జగతి లోగల నీతి సమస్త మీగతిన్.

పరమ కారుణ్య పీయూష పాంథమైన
నావునే గుండెలు తుపాకి దాడిపెట్టి
కాల్చగలిగిన మనుజ రాక్షసుని తోకంబు
విజముగా భారతోర్వి జన్మించినాదె.

తనమతం బుద్ధరింపగ దలచినారొ
పేరుకొంట కీర్తివారి తలపెట్టినారొ.
కష్టపడి యాత సాధింప గలిగినారు
విశ్వకల్యాణ దీపమార్పిన ప్రతిష్ఠ.

ఎప్పుడు యెన్నైన కీడు మనకే కదా, ఆ యుపకార పూరుషుం
డమ్మహనీయ మూర్తి భుజరామర కీర్తిశరీరుడయ్యె; న
త్యద్భుతునకై యహింసకయి యట్లు తపించిన యోగి కిట్టి యు
గ్రమ్మగు నట్టి మారణము గల్గెనె బుద్ధుని జన్మభూమిలోన్.

విజయ డిండిమము దిగ్దిగంతములు పిడుగుపాట మ్రోగించిన వీరుడంతండె
ప్రజలపుణ్య నవలీల పదవిహీనుల జేయంగలుగు సమర్థశీలుడంతండె
మహిమలచే లోకమాన్యులై పేర్వులై పరగు మహాచార్య వరుడతండె.
అవితరసాధ్య కృపానుగ్రహ సమర్థుడౌ యుక్తులగు మౌనితతుండంతండె.

అటువంటి అతిలోకవర్తనుం డతిలమునుడు
హృదయ సంపూర్ణ సామ్రాజ్య మేలినట్టి
సార్వభౌముండు దివికేగె నుర్విలోని
సకలవిధముల జగ మనాథమయ్యెనే.

జీవ కుసుమమ్ము నర్పించి సిలువ మీద
సత్యదేవత చరణాబ్జ సన్నిధి క్రీస్తు.
సర్వమత సామరస్య యజ్ఞంబొనర్చి
ఆత్మ బలిదానము నొసగె నమరగాంధి.

ద్వాపరమ్మున గృష్ణావతారమూర్తి
పాదమున దీసె నొక బోయవాని శరము.
సులిసె గాంధిమహాత్మ నీ కలియుగమున
గుండెనేటు రివాల్వరు గుండ్లదాడు.

ద్వాంతపాతి నిర్మలమైన పిడవ
యాదవుల కావహిల్లిన యాపదలకు
దాని పరకుంటగారా మా భరతజాతి
ఘనుడు గాంధిమహాత్ముండు కనుమూయ.

— మోచర్ల రామకృష్ణయ్య

★ ★ ★ ★ ★

యమునా నిర్ఝరిణీ తటాంతికమునం దయ్యయ్యొ! చిత్యగ్నిగ
ర్భమునన్ గుప్పెడు బూదియైదనిలె జీవప్రేమ పీయూష సా
రమయ స్వచ్ఛ భవత్స్వరూపము; క నిర్వాణమ్ము నందిల్ల, కాం
చముగా, గాంధిమహాత్మ! యీ భరతభూచక్రమ్ము నందెవ్వరున్ —

ఏమైపోవగ నున్నదో కలకు నీ హిందూధరాసీమ. వి
స్సీమ ద్వేషమలీమసాత్మ పొలియించెన్ వింత్తలోనే నుతి
స్వామిన్ భారతభాగ్యరాశి నిధి మావల్లరానిమచ్చిందు తా
నేమాత్రమ్ము తలంపలేదు; తృటిలోనే తేలులే సర్వమున్.

దారుణ దాస్యబంధన నితాన విబద్ధులమైనమాకు స్వే
చ్ఛారుచిరప్రపంచమున వల్లగ విద్దురకెందు భాగ్య మా
హారము నీరమున్ విడచి హాయనమ్మున్ తపియించి నీవు దే
హాదుమ. నిన్నె నిల్వనను గూర్చితిమయ్య! తుపాకి గుండులన్

నీకీమాదిరి చావుగల్గునని తండ్రీ! స్వప్నమందేనియున్
మాకున్ దోపగలేదు: సాధునగు గోమాతన్ వధంగూర్చి పె
న్వీంకరా పింకెను గోయువాడు భరతోర్విగర్భమందీగతిన్
నీకైవుడైనో? యేమో? కాంతరస నిర్మిదాత్ముడే హైందవుల్.

ఇక నీకై విలపించితూడ పలమొక్కింత్తైనలేదాప్రస
న్న కళామంజుల సుందరాస్యమును కానంబోము నిక్కమ్ము; తా
వకతత్త్వామృతమాని నీ చవిన అర్వమ్మందు జీవాలు గొం
తక నీచంగలమయ్య! మమ్ము సతమున్ కాపాడవే బాపూజీ!

— ముదివర్తి కొండమాచార్యులు

బాష్పాంజలులు

సకలంకామ్మునకు దుష్టుండొక్కడీడు దా
బంపగ నెల్లోపెనో
సకలా కాష్ఠల కీర్తి కాంతిని, ఏనుస్
సత్యాగ్రహమన్ కాంతి గి
తికలంబాయెను ఉగ్రమానమని కాం
తేయాగ్రహం బోయె ధ
ర్మ కళాజ్ఞానిని రామభక్తుని మహా
రాష్ట్రుండు! అన్యాయము లే
క కసాయీకుల నీచుడా! దురిత సం
పత్ప్రియ దుర్మార్గుడా!

— శివగురుకులు.

• • •

క. లేదా! గాంధీతాతవు
లేనాదికి మున్ను మేము దాసిన యాతం
దాప్రిదా! యిక నెల్లారికి
పిదా! యిది ఏమివార్త భారతమాతా॥

— బండి రాధాకృష్ణారెడ్డి.

• • •

ఈ మహాత్ముల చిద్దులే యేది యేది
మమ్ము దహియించి మనిలేయవిమ్మ తండ్రి!
నీకు గానట్టి బిరుదు మాకింకవలదు!
నీవులేనట్టి దేశ మింకేలనయ్య!

— వై.వి. రమణారెడ్డి.

• • •

ఓ మహాత్మా! శాంతిదాతా.
ఓమహర్షి తేజమూర్తి.
ఏగిరావా నాకమునకున్
యిందరను దుఃఖమునముంచి
భారతాంబకు బానిసత్వం
బాసినాదవు బాపుజీ. ॥ఓ॥

— రామావధుల.

• • •

యోగబలంబు మానవవియోగము
బ్రహ్మచరత్వ సిద్ధియున్
రాగవిరాసనంబు జన రంజితకార్య
విచక్షణత్వమున్
శ్రీ గురుశక్తి వైభవము స్వీయమహా
స్త్రమంత్ర శక్తియున్
త్యాగము సత్యవర్తనము దమ్ము వరిం
చెను, విశ్వలంబుగన్.

— జూటూరు లక్ష్మీనరసింహాశర్మ.

• • •

మనసారథి, మన సచివుడు
మన శ్రీరామకాంతిలాపి మన నాయకుడున్
మన ముక్తిదాత మన విధి
మనలను విడనాడిచనియె మనగతి యెటులో?
వ్యాకము జొచ్చినట్టి విల
మెచ్చుటనో యుపేక్షింపవమ్మ! పా
రాశముదా తప్పిన్
వెలికిన్ బుదముద్బగ నీవ్వ కోలుకన్
వీరిలి పేరింగట్ట ఇక
నెన్నటికిన్ ఆగముండుదాక, ఓ
దౌలికి రాజలిందు నటు
పోయిను వెళ్ళెదమమ్మ భారతీ!

— తిరునగర నారాయణయ్య.

• • •

వరిలల కష్టమజాలి నవలేవ శౌకార్తి
మున్గినా దుపవాస మొందినాడు
సత్యాగ్రహంబున సాధనలోమిరి
నెగ్గినాడు జయిల్ల మగ్గినాడు
పరదేశములవంటి వ్రీలలంబుగా జేయ
గూడినాడు మతంబు వీడినాడు
కడుదీనులను గోడుగావించు స్వార్థం
గాంచినా యూహంబెంచినాడు.
దేశమునగల్గు మోసముల్ దెలిసినాడు
మతములను పికరోగాల మాన్పినాడు
ప్రేమహస్తుండు వెండంగ జేసినాడు
స్వాత్మమధకాంత గాంధిమహాత్ముడు.

— వి. మునుస్వామి.

కొనవ 11 వ పేజీలో—

భారత జనకుడు మహాత్మునికి
వాష్పాంజలి

అవతారమూర్తి మహాత్ముడు అస్తమించారు. జగద్ధాత్రి అదృశ్యమైంది. కాంతి వ్యోమాలు. ప్రేమ వ్యాపారం అయిన లోకమందరివాడు అందకుండా పోయినాడు. విశ్వమంతటి చీకటిలో కప్పివున్నది. భారత భూమి తన దివ్యాత్మను కోలుపోయింది. మన పొరపాటు మన బలహీనము, మన నైర్మల్యము, మన అశక్తులు, మన గురువు, విభుడు, దైవము ఎక్కడా అలోకోత్తర ధర్మ ధరిత్రుడు, అవతారపురుషుడు మానవ కర్మ దానికి అత్మబలిమై పోయినాడు. చేతనా చేతన సమస్త విశ్వసంచయము విస్తబ్ధీకరమై స్తంభించిపోయినది. గాంధి మహాత్ముడి యుగపురుషుడు మాత్రమే కాడు. లోకాలాలకు అతీతుడైన మహనీయవ్యక్తి. అట్టి అవతారమూర్తి అస్తమించాడు అని ఇక-

(మిగతా వచ్చేవారం)

ప్రపంచ నిరంకుశపు ఇనుపపెరలలో మహాత్ముడి ఎప్పుడో అంతరించిపోయినది. హింసాకుల కరంముచైన చీకటిలో ఇనుపగుండ్లకు వరమపూజ్యుడు గాంధిదాత బలిపైపోయినాడు. నేడు తండ్రిని కోలుపోయిన అనాథులమై పోయినాము. ఏమిచవలసిన- ఏమికావలసిన ఇకెవరితో చెప్పుకోగలము? ప్రేమ పిలుపు వినిపించదు. ఎవరూ మనలను ఆదరించరు. ఎవరూ మనలను ఓదార్చరు. ఎవరూ మనకు ధైర్యం చెప్పరు. ఎవరూ మనకు ఆశ్రయమివ్వరు. ఎవరూ మనకు ఆసరా ఇవ్వరు. ఎవరూ మనకు ఆదరువు కారు. ఎవరూ మనకు ఆప్తులు కారు. ఎవరూ మనకు ఆత్మీయులు కారు. ఎవరూ మనకు ఆత్మబంధువులు కారు. ఎవరూ మనకు ఆత్మబంధువులు కారు. ఎవరూ మనకు ఆత్మబంధువ

కొర్తికనుమస్కీమునుచేర్చి సంగమేశ్వరంప్రాజెక్టును విస్తృతంచేయాలి

—○—

గుంటూరు జిల్లాకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ బాలిన మల్లినాథగారిలా ప్రకటిస్తున్నారు.

ఆనాడా హెచ్చిన కొంత అహారకొరత హెచ్చుగానున్నది. ప్రతి ఏటా ఏదో ఒక ప్రాంతం కరువు కాటకాలకు గురియగుచున్నది. అధికంగా పండించడమే యీ విపత్తుకు విరుగుడు. కొత్త ప్రాజెక్టులద్వారా నీటివసతులు కల్పించి హెచ్చుభూమిని వ్యవసాయానికి తీసుకురావడం ఇందుకు ముఖ్యం.

సంగమేశ్వరం ప్రాజెక్టు

సంగమేశ్వరం ప్రాజెక్టుకు మద్రాసు ప్రభుత్వం స్కీమును తయారుచేసింది. ఆస్కీమువల్ల గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాలలో లక్షలాది ఎకరాలు సాగు అగును. సంగమేశ్వరం ప్రాజెక్టు వలన నల్లమల కొండలలోని కొర్తికనుమ లోయ ద్వారా కృష్ణానది నీటిని యీ ప్రాంతాలకు పారించుటకు అవకాశమున్నది. యీవిధముగా కృష్ణా నీటిని పారించిన మీదట నీటికి అనుబంధముగా ఏర్పడి ప్రభుత్వమువారి ఆలోచనలో వున్న గుండ్లకమ్మ ప్రాజెక్టుయున్ను నెల్లూరు తాలూకాలోని వాగులేరు, పత్తిపాడు తాలూకాలోని భృగుబండ, యెద్దువాగు రాము, వినుకొండ తాలూకాలోని చిలకలేరు రిజర్వాయరు ద్వారాయున్ను యింకా తదితర నదీకాలువల మార్గాలవల్లనూ గుంటూరుజిల్లా పల్నాడు పత్తిపాడు వినుకొండ, నర్సారావుపేట, ఒంగోలు, గుంటూరు, తాలూకాలలోను నెల్లూరుజిల్లా దర్శి, పొదిలి కందుకూరు, కనిగిరి తాలూకాలలోను కర్నూలుజిల్లా కంభం మార్కాపురం తాలూకాలలో లక్షలాది ఎకరాల మాగాణి సాగుకు తెచ్చుటకు అవకాశమున్నది. ఇప్పటివరకు జరిగిన పరిశీలన యీ అవకాశమును బలపరుచుచున్నది.

గుంటూరు నెల్లూరుజిల్లా కాంగ్రెసు సంఘాలవారు ఈ ప్రాజెక్టు నిర్మాణమునకు ప్రభుత్వము పూనుకొనేలాగున చేయుటకు తగిన కార్యనిర్వహణ చేయుటకు అంగీకరించినారు. ప్రజలందరు ఈ విషయములో తగు ఆందోళన జరపాలి.



పందువగండి ప్రాజెక్టు వచ్చేబడ్జెటులో ఆమోదించవలెను

శ్రీ కాకిపల్లి కృష్ణమూర్తిగారిలా వ్రాస్తున్నారు. పందువగండి పాలేరు ప్రాజెక్టును నేడు 24 వ మద్రాసు ప్రావిన్షియల్ ఇంజనీరుగారున్నూ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారున్నూ, ప్రాజెక్టు స్పెషల్ ఇంజనీయరుగారున్నూ వచ్చి వివరంగా పరిశీలించిరి. రిజర్వాయరుయొక్క లెవెల్సు తీయుటకు త్వరలో ప్రత్యేక సిబ్బందిని పంపెదమని సెలవిచ్చిరి. ప్రాజెక్టు నిర్మాణ ప్రదేశములయొక్కయు తదితర ప్రదేశములయొక్క రాయూరికార్డుల గైకొనబడినవి. రిజర్వాయరు కట్టపైపుల రెండుకాలువల తీయుటకు నదియు నిర్మాణప్రదేశము రాతిమయముగ యున్నది. 2 ఫర్లాంగుల కట్టతోనే సులభముగ రిజర్వాయరు నిర్మించవచ్చునని ఇంజనీరులు తమ అభిప్రాయమును వెల్లడించిరి. కూలీలు పనులులేక ఇతరచోట్లకువలస పోవుట అరికట్టుటకును ఈ మెట్టప్రాంతమును సస్యశ్యామలంచేసి అధికపంటలు పండించుటకును ఈ స్కీము వచ్చే బడ్జెటులో ఆమోదింపబడునని ఆశిస్తున్నాను.

స్వర్ణముఖి సదాసివసాగరం ప్రాజెక్టు

జనవరి 24 తేది సుబ్బరామదాసుగారి అధ్యక్షతన కాళహస్తితాలూకా కాంగ్రెసు కార్యవర్గమువారు, స్వర్ణముఖి సదాశివసాగరప్రాజెక్టు నిర్మాణ సలహా సంఘసభ్యులు సమావేశమై పదరు ప్రాజెక్టుల ప్రదేశమును పరిశీలించుటకై అప్పటికిప్పేయు రాయలసీమ డెవలప్‌మెంటు కమీషనరువారికి సలహానొసగుటకు ఒక ఉపసంఘమును నియమించిరి. వెంటనే ప్రాజెక్టు నిర్మాణము ఆరంభించవలసినదిగా ప్రభుత్వమును కోరుచు, నిర్మాణము పూర్తియగులోపల శిధిలావస్థలోనున్న చెరువుల రిపేర్లుచేయుమనియు, రోడ్లు రిపేర్లుసాగించి వనబాధితులుగానున్న రైతులకు వుపాధి కల్పించవలెననియూ, అనావృష్టివలన పంటలేమిచే 1357 ఫసలీ పూర్తి శిస్తురిమిషన్ యిప్పించుటా సేపకస్తీ 1947 ఏప్రెల్ వరకు అపుచేయవలసినదిగానూ వ్యవసాయ డిపార్టుమెంటుద్వారా విత్తనముల సరఫరా చేయించవలసినదిగానూ ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానించిరి.

మోపాడుప్రాజెక్టు గ్రామాల రైతులసభ

కనిగిరితాలూకా మోపాడుతాలూకాప్రాజెక్టు గ్రామముల రైతులు సుమారు 1000 మంది జనవరి 23 వ తేదీన బొట్లగూడూరు గ్రామమునందు నె. జి. కాంగ్రెసు సహాయకార్యదర్శి డి. కొండయ్యచౌదరిగారి అధ్యక్షతన సమావేశమై రైతుబాంధవుడైన ఆచార్య రంగాగారిని కాంగ్రెసు కార్యవర్గసభ్యులుగా నియమించినందుకు రాష్ట్రీయ రాజేంద్రబాబును కొనియాడుచూ, వెగుళ్లకగిరి మోపాడుప్రాజెక్టు యిలాకా గ్రామములలో పంటలు చాలవరకు నష్టమైనందున యిప్పుడు ధాన్యసేకరణ ఆపివేయవలెనని అట్లు చేయుటకు మద్రాసుప్రభుత్వమునకు, కావలసినట్టుల శ్రీ బత్తెన పెరుమాళ్ళనాయుడు అధ్యక్షతన ఒక రాయబారివర్గము పంపుటకును; ఇంకా తదితరస్థానిక విషయములమీదను తీర్మానములుచేసిరి.

బ్యారణాలకు బొగ్గుసరఫరా: రైతుల దురవస్థ

అఖిలభారత పొగాకు రైతుసంఘ సహాయకార్యదర్శి శ్రీ బాలిన సుబ్బారావుగారు యీలా ప్రకటిస్తూయున్నారు.

అన్నిటికంటే ముఖ్యంగా బ్యారన్లకు తగినంత బొగ్గు, సమయానికి సప్లయిగాక రైతులు విపరీతముగా కష్టపడుచున్నారు. కంట్రోలుపద్ధతి వచ్చిన తర్వాత ఏజెంట్లు బొగ్గుపంపకములో రైతులను అనేకవిధాల దోపిడిచేయసాగిరి. ఏజెంట్లను తొలగించి రైతులకు డైరెక్టుసప్లయి యిప్పించవలయునని పొగాకు రైతుసంఘాలు అహర్నిశము సాగించిన ఆందోళనవలన, రైతులేర్పాటుచేసుకొనిన సంఘాలకు బొగ్గుపంపకం అధికారము యివ్వబడినది. గుంటూరుజిల్లా పొగాకు రైతులు యేర్పాటుచేసుకొనిన "పొగాకుఉత్పత్తిదారుల, బ్యారన్‌బొగ్గు వినియోగదారుల ఫెడరేషన్" జిల్లాఅంతట రైతులకు బొగ్గు సప్లయిచేయుచున్నది

అయినప్పటికి ఏజెంట్ల దళారివ్యాపారము సాగుచునే యున్నందున "ఫెడరేషన్" రైతులకు బొగ్గు సప్లయిచేయుటలో అనేకచిక్కులు ఎదుర్కొనవలసివచ్చుచున్నది. కేంద్రప్రభుత్వము తగినంతకోటా నిర్ణయించకపోవడమూ వచ్చినకోటా ఏజెంట్లమధ్య సక్రమంగా పంచకపోవడమువల్లనూ, రైతులకు బొగ్గు సమయానికి అందక బాధపడుచున్నారు. కేంద్రప్రభుత్వపు కోల్ కమీషనర్‌గారికి రాష్ట్రపరిశ్రమలమంత్రి, కంట్రోలర్‌గార్లకు 3 కోటాలకు చాలినంత బొగ్గు డిసెంబరు ఆఖరుకోగా అందజేయాలని పొగాకు రైతుసంఘాలతరపున అనేకసారులు వ్రాసినాము. ఎన్నియో టెలిగ్రాములు యిచ్చినాము. మూడుకోటాలకు కావలసిన 1,55000 టన్నులకుగాను జనవరి ఆఖరువరకు సుమారు 70 వేల టన్నులుమాత్రమే వచ్చినది.

మిగతా 85 వేల టన్నులు ఫిబ్రవరి ఆఖరులోగా రైతులకివ్వవలయునని శ్రీ హెచ్. సీతారామరెడ్డి కోల్ కంట్రోలర్‌గార్లతో యీనెల 3, 4 తేదీలలో మద్రాసులోకలసి చెప్పినాము. బొగ్గు సప్లయికాక రైతులు పడుచున్న బాధలు స్వయంగా చూచి సహాయం చేయాలని, మాకోరికననుసరించి నిన్న కోల్ కంట్రోలర్ శ్రీ గోవిందమీనన్‌గారు వంగోలువచ్చినారు. రైతులకు బొగ్గు ఎంత, ఏవిధముగా సప్లయి చేయవలయునో వారికి వివరముగా చెప్పినాము. రెండుకోటాలైనా ఫిబ్రవరిలో రైతులకందజేయాలని మేము కోరినకోర్కె అంగీకరించినారు. కాని మూడవకోటావచ్చు సూచనలు కనుపించుటలేదు. కాన రెండుకోటాలబొగ్గు చాలనియెడల కట్టె వగైరాలతో క్యూర్‌చేసికొనుటకు సిద్ధపడవలయునని విన్నవించుచున్నాను.

బోనసుల ఆలస్యం-రైతాంగంగోడు

గుంటూరుజిల్లా కిసాన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వెలిగళ్ళ సత్యనారాయణగారిలా ప్రకటిస్తున్నారు.

రైతులు అమ్మినధాన్యమునకు వడ్ల మిల్లుల ధాన్యపు పద్ధతియున్నచో ప్రభుత్వమువారు పదరు ధాన్యమునకు రెండుపార్లు బోనసు యిచ్చెదమని ప్రకటించినారు. బోనసులో సగము భాగము ధనమురూపేణ మిగతాసగము వేరుశెనగపిండి రూపేణా ఇచ్చెదమని ప్రకటించినారు. హెచ్చుమంది రైతాంగమునకు ఇంతవరకు మొదటిసారి బోనసు యిచ్చియుండలేదు. ఈ ఆలస్యము రైతులకు యిబ్బంది కలుగజేయుచున్నది. ప్రస్తుతము రైతులు భూమిశిస్తు చెల్లించవలసియున్నది. ప్రభుత్వం బోనసు యివ్వకపోయినందునను సొంతధాన్యముగృహమునకు కావలెను డబ్బులేక రైతులు భూమిశిస్తు చెల్లింపలేకయున్నారు. ప్రభుత్వమువారు యీ విషయములో తగు శ్రద్ధ తీసుకొనవలయునని కోరుచున్నాను.

చిరుతపులివేట

ఒంగోలుతాలూకా, బొల్లాపల్లి, మరియు చుట్టుప్రక్క గ్రామాదులలో సుమారు నాలుగువేల రూపాయల విలువగల మేకలను గొర్రెలను చంపి నష్టపరిచినటువంటి చిరుతపులిని పైగ్రామ కాపురస్తుడు క్షత్రియుడు సామంతపూడి రాజారావుగారు తన తుపాకిసాయముతో జనవరి మొదటితేది రాత్రి వేటాడిచంపి ప్రజలమెప్పుకు పాత్రులైరి.



శాస్త్రీయమైన భృంగామలకతైలం

కల్పాశ్రమము :: నెల్లూరు

కాకర్ల కామాక్షయ్య

పక్షవాతనివారణడిపో.

మా "భువనేశ్వరిగుళికలు" (రిజిస్టర్డు) పక్షవాతం - అర్ధవాతం - వణుకు - తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధముమాత్రమే వాడుడు వ్యాధి వివరం తెలుపుడు. ఇంతకుమించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధము రు 7-0-0 లు ★ ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" కాకర్ల వెంకటప్పయ్య,

పక్షవాత స్పెషలిస్టు (రిజిస్టర్డు), ఆయుర్వేద ప్రాక్టీషనరు - 174, కాకర్లవారివీధి — నెల్లూరు.



నేతాజీ ఆమ్లా హేరాయిల్

శీతల పరిమళమును కలిగివుండును.

★

వనమూలికలచే తయారుకాబడినదని గ్యారంటీ యివ్వబడినది.

శిరోజములను వృద్ధిచేసి నల్లపరచుటలో సాటిలేనిది

తెల్లవెంట్రుకలు రాకుండా నిర్బంధించి వారునట్లుచేయును

పోస్టేజి ప్రత్యేకం * వెల సీసా 1-4 1-8-0

శ్రీ కృష్ణా సోపువర్క్సు (రిజిస్టర్డు) బెజవాడ.

నెల్లూరు ధాన్యంధర వివరాలు

తే 30-1-48 దిగల ఆమీను రైతుపత్రికలో ప్రకటించబడిన ధాన్యపుధరలనుగురించి రైతులకు కొంత అపోహ గలిగినట్లు తెలియుచున్నది. హోలుసేలు ధర(ధాన్యమునకు) అని ప్రకటించబడిన 190-13-8 వ్యాపారస్తులు గోతములకిరాయి రవాణాఖర్చులు లాభము మొదలయిన అన్నిఖర్చులతోసహా జిల్లాలో ఏభాగమునకైనచేర్చి అమ్మవలసిన గరిష్టపుధరగా గవర్నమెంటువారివల్ల నిర్ణయింపబడినది.

రయితులకు కళ్లములోగాని రయితు యింటిదగ్గర గాని వర్తకుడు యివ్వవలసినధర మణుగు ఒకటింటికి రు 7-7-3 అనగా పుట్టికటికి ధర 169-14-11

పై పత్రికలో ప్రచురించిన రైలుస్టేషనుకుచేర్చిన ధాన్యంధర రు 191-10-7 లు అని వున్నది. ఈ మొత్తమునకు వ్యాపారస్తుడు గోతములు కిరాయి బండ్లబాడుగలు దళారిఖర్చు కట్టుకూలి వడ్డిలాభము వగైరా ఖర్చులన్నియు కలుపుకొని రైలువ్యాగనులో చేర్చవలసివుండును.

వ్యాపారస్తుడు భరించవలసినఖర్చులు ఈ క్రింది విధముగానుండును. పేర్పుఖర్చు రు 2-15-0 లు బండిబాడుగ రు 4-0-0 గోతములకిరాయం 11-8-0 దలారి కట్టుకూలి రు 1-0-0 లు మిల్లుదగ్గరనుండి రయిలువ్యాగనుకు చేర్చుటకు బాడుగ కూలి ఖర్చులు రు 1-0-0 వడ్డీ రు 1-5-0 కలిసి మొత్తం ఖర్చులు రు 21-12-0 లు.

గవర్నమెంటువారు నిర్ణయించిన ధరలు రైతుకు తృప్తికరముగాలేవు. పోయిన సంవత్సరము ధరలన్నను తక్కువగానున్నవి. అందువలన రయితులు కొంత ఆందోళనచేస్తున్నారు. ధాన్యమునకు సరియైన ధరను నిర్ణయించే సూచనలేదు.

—వంగల్లు కోదండరామిరెడ్డి,
కోవల్లిగూడూరు.

★ నా దేశం ★

—చుండి జగన్నాథం.

ఆనాటి మధురస్వప్నము! నేటి ఈ దీనుని దుర వస్థ! ఇంతటి తారుమారుకు హేతువు?

నేను స్వప్నావస్థలోనుండగా, జాగ్రదవస్థలోవుం డిన నా వర్గశత్రువులు నా మధుర, మధురస్వప్న ములను సత్యములని నమ్మించి, నన్నూ లోకాన్నీ మాయజేసి నా నాయకులను దల్లగా, మెల్లగా తమ వంకకు త్రిప్పుకున్నారు.

మనదేశంలోనే మనం పరాయివారమైనాము. ఇదే తెల్లదొరమాయ. అది కీర్తిశేషులైన లోకమాన్య తిలక్ హెచ్చరించినారు. నాయకుల త్యాగశీలం, ప్రజల మహోద్యమ బలంమూలంగా మనదేశం మనకు దక్కింది.

ఇక ఏలుమాయేమిటనుకుంటి. కండ్లు నులుముకుని, హాయిగా అదృశ్యాన్ని కన్నులారగాంచి, ఆనందించ వలెనని ఆశపడితిని. అత్యంతలో వల్లదొరి మాయ కమ్మింది. నా నాయకులకుమైకం, వినాయకులకు మతిభ్రమణం కల్గింది.

మనదేశం మనకుదక్కినా, నాదేశం నాకు దక్క లేదు.

కిం కర్తవ్యం?

• • •

విద్యాగ్నుడను. నాదేశ ఏమవుతుంది? అంటే 'పేదలావు. దొరావు. సర్వాధికారం నీది' అని సమాధానం వచ్చింది.

పేదవానికోసం పెదవికి చేటుగదా అని నేను వినయంగా పల్కితే, 'పిచ్చివాడా! పేదవానికోసం పెద సరపు ప్రభుత్వంకై చేదోయ్' అన్నారు.

ఐనప్పటికి నాకు నమ్మకం కల్గలేదు. అంతట అఖండమహాసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అధికారం అప్పగింతలుకాగానే రేడా రైతుకాగానే రాని పారాంశం గ్రామికజనాళికి చెందివుంటుందని ప్రకటించారు. దరిమిలాన అనేక హెషణ పత్రము లలో ఆమాటే మరీ మరీ ప్రకటించారు విజమని నమ్మించారు. నా హెషణ అంతంకాలేదు.

యుద్ధానికి, మతకలహానికి, ఉత్పత్తి పెంపకానికి నేనే కావలెను. యుద్ధసమయంలో దేశరక్షణకై నన్ను భక్షించారు. మతవిద్వేషంతో ఉద్యానవంచుట, గూండాలుకరిని నాకొంపమీద విరుచుకపడ్డారు. పరి స్థితి విషమిస్తే ఇల్లుకదలరాదని ఉత్తర్వులు. పని లేదు, అన్నంలేదు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఆరేదప్రతిపత్తి-రవిక. పేద తారతమ్యాలు తలపెట్ట రాదు. అంతా దేశంకోసం దేశంలో కలిసిపోవలెను. స్వరాజ్యప్రాప్తికాగానే ఉత్పత్తి నిరంతరాయంగా జరగవలెను. మూడుసంవత్సరాలు చెప్పినట్లువిని పని చెయ్యమన్నారు. లేకుంటే కఠినంగా దండిస్తారు. కానవాడు, శిక్షలు, రక్షణలు, అంతే. తీర్పువిధా నంలో అన్యాయంవుంటే, తెలిసే ఆలోచించి అవ సరమైతే సవరిస్తారు. నేను చెప్పావని సవరించరు.

• • •

ఇంత దిగ్భ్రంధనం దేనికి? నేను వితండవాదులను ప్రోత్సహించలేదు. నాటి మధురస్వప్నాలను రుజువు చేయవలసిందని అడగలేదు. తీర్మానాలను అమలు జరిగించలేదని ఫిర్యాదుచేయలేదు. లోగడ చేసిన ప్రకటనలు హాస్యాస్పదంగా నేను భావించలేదు.

కష్టించి పనిచేస్తా. పట్టెడన్నం మూరెడుగుడ్డ దిట్టకుండా ఇయ్యి. భూమిమీద పనెక్కడ మనిషిగా బ్రతకనీయి! అధికారాలు నీవు వలాయించినా నా పేరట ధర్మకర్తగా సంచరిస్తున్నావని మరువకు. ఇదే నాకోర్కె.

అందుకు బదులురాదు. కాగా, నా వర్గ విరోధి బృందం సాగ్గరు మంత్రివుంగవులను పొందినది రైలులోకతలో అన్నమడిగితే రాయి వినిరినారట. నాకతలో మందరికాళ్లకు బంధాలువేస్తున్నారు.

ఇది న్యాయమా?

• • •

సునియాఁమే గరీబోంకో ఆరామ్ నహీఁ!

ఈలోకంలో పేదలకు విశ్రాంతిలేదు! కవిహృద యం బలంగా మందిపోవలసిన కటిక ధనాలవు సామాజిక జీవనమేనా మనది?

స్వరాజ్య సంగ్రామ సందంలో విన్నూతనము. యుద్ధానికి సైనికులము, లభించాంలు నిర్మాతను దానికి గురియై నామరూపాలులేక నశించువారను. కాంగ్రెసుకు వంటలేదము ఇప్పుడుఉత్పత్తి వేదికపై బలిపీఠ మెక్కవున్నాము. ఉత్పత్తిఫలం నాకు భోగయోగ్య మైన జీవిక కావేకాదా? ఈ ప్రశ్న వేయడం 'ప్రభు త్వ ప్రతికూలచర్య'గా పరిగణించబడునా?

అయితే అధికారం సర్వంమూలంలో నాదేనటే. అధికారి నామాట వినిపించుకోక, నావర్గవిరోధిమాట ముందుగా ఆలకిచెవినబడుతున్నదే, కారణమేమి?

• • •

ఇప్పటికైనా, తెలిసిందా, మందమతీ! స్వరాజ్యం రాకపూర్వమే అతివాదులు లావిదారకరాజ్యరమ రూపురేఖలను వర్ణించవలసిందని ఎందుకు పట్టుపట్టి నారో తెలిసిందా?

స్వరాజ్యం ముందు, సోషలిజం తర్వాత అని పండితనెహ్రూ అంటే, స్వరాజ్యసాధనలోనే సోష లిజమునకు శక్తిసంపాదించాలని అతివాదులు మర్కో త్తుల పల్కినసంగతి జ్ఞప్తికి వచ్చిందా?

విననగు నెవ్వరుచెప్పిన
వినినంతనె వేగపడక వివరింపదగున్
కనికల్ల నిజముతెలిసిన
మనుజుడెపో నీతిపరుడు మహిలోసుమతి

జయ ఆజాద్

ఆజాద్ హింద్‌లో మౌలానాఆజాద్ నాయకత్వాన నడిచే జాతీయముస్లిం కార్యక్రమం మహత్తరమై నది. లక్నో మహాసభతీర్మానాలను అమలుపరిచే నిమిత్తం 15 లక్షలనిధి పోగుచేస్తున్నారు. అందులో బొంబై కోటా 6 లక్షలు. యు. పి. కోటా కూడా అంతే. ఈ ఆజాద్ ముస్లిం ప్రచారానికి త్వరలో ఒక వారపత్రిక వెల్వడుతుంది.

అలిఘర్ ఆజాద్:

ఇండియా-పాకిస్తాన విభజనలో అలిఘర్ ముస్లిం విశ్వవిద్యాలయానికి ముక్తివచ్చింది. దీని సంస్థాప కుడు మొదట మంచి దేశభక్తుడు. పరాయిపాకం ప్రభావానిని వంచించింది అది లగాయతు అలి ఘర్ ముస్లిం సంకుచిత రాజకీయపీఠంగా మారింది. నేటికి ఒరిగి అలిఘర్ ఆవరణంలో స్వేచ్ఛగా అభి ప్రాయాలు వెల్వడుతున్నవి. జిన్నాసాహెబ్ రాజకీ యాలను విమర్శిస్తున్నారు. మొదటిసారికి కింతటి మోసమయ్యె! జాతీయముస్లింపరిషత్తు రాజకీయసాంప్ర దాయాన్ని సామాన్య భారతముస్లిం గుర్తించినాడా?

గుర్తించగలడు-మహాత్ముడి, యత్నాన్ని సర్దార్ రాజకీయాలు భంగపఱచకపోతే.

అంతా మన చలవే:

దక్షిణాదిన హిందూ-ముస్లిం పేచీ లేనందుకు వైష్ణవ మౌంట్‌బాటన్ ఆనందించారు పిల్లింగ్గా దొర షుట్యాన. మతతత్వం బదులు కులతత్వరాజకీ యాలు ప్రవేశించినవి. ఉత్తరాదిన మతకలహం-దక్షి ణాదిన కులకలహం-మొత్తాన నేటికి గృహకలహం శ్వేతమునుని కలహ నిర్మాణకౌశలం!

స్వీకారము

దీనబంధు

పెళ్లకూరు గోపాలకృష్ణారెడ్డిగారి సంపాదకత్వ మున స్థానికముగా ప్రతిశుక్రవారం వెలువడు సచిత్ర జాతీయపత్రిక ప్రథమసంచిక (ఫిబ్రవరి 6 వ తేది) మా కార్యాలయమునకందినది. పత్రిక ముచ్చటగా కన్నుల విందుగొల్పుచున్నది. సంపాదకీయములో వివరించినట్లు 'బెదును బిర్యాకీలిచేందుకు మంచికి దోహదమిచ్చేందు' ఉభయదాపత్రికప్రయత్నిస్తుందని "ముఠారాజకీయాలకు సంకుచితభావాలకు తావీయక" అభ్యుదయకరమైనపంథా నవలంబిస్తుందని మాపూర్వ కాశయం.

వాణిజ్య

ఆంధ్రదేశ ఆర్థికపారిశ్రామిక వ్యాపారాభివృద్ధికికృషి చేయు పక్షపత్రిక వాణిజ్యకు మంచిభవిష్యత్తుకలదని మాఆశ. సంపాదకుడు శ్రీ ఆలపాటి సాంబశివరావు, గారు ఆశయాలకు ప్రస్తుతమైనటువంటి విశేషాంశము లతో పత్రిక వెలువడుచున్నది.

విజ్ఞానకిరణాలు

—(౧)—

అల్ట్రాసోనిక్సు

శబ్దతెరటాలను శక్తిఉత్పత్తికి వినియోగించడం "అల్ట్రాసోనిక్సు"అంటారు. ఈ శాఖ ఇటీవలే ప్రాముఖ్యతలోకి వచ్చింది వైద్య, వ్యవసాయ, పరిశ్రమల్లో శబ్దశాస్త్రానికి నేడున్న ప్రాముఖ్యం దీనివల్ల అర్థంకాగలదు.

అమెరికాలోని పరిశోధనాగారాల్లో దీనివిషయమై కొత్తసంగతులు కనుగొనబడుచున్నవి.

పాదరసం, నీరు మేళవంకాదు. కాని శక్తివంతమైనట్టి శబ్దతెరటాల తాకుడుచేత అవి మిశ్రితమై ధూళివర్ణమైన ఒకద్రావకముగా మారినది. వినశక్యంగాని శబ్దతరంగ ప్రభావంచేతనే విత్తనాలు అదనపు ఫలితాలను ఇవ్వగలిగినవి. కొలంబియా విశ్వవిద్యాలయంలో ఈ అల్ట్రాసోనిక్ తెరటాలు జంతువుల మస్తకాల్లోకి ఛేదించుకొనిపోయి శస్త్రచికిత్స ప్రయోగమాత్రంగా చేయగలిగినవి.

కొన్ని తెరటాలు క్రిములను చంపుతాయి. మరికొన్ని దర్మాన్ని చివపేయును. రసాయనికమార్పుల త్వరితముచేయుట, జలాంతర్గాముల కనుగొనుట, లోహాల్లోని కళంకాలను బహిరంగంచేయుట, రంగులను కలుపుట, పొగలోని ధూళికణాలను వడిగట్టుటమొదలగునవెన్నో పనులకారైన కార్యకలాపాలు ఈ తెరటాలవల్ల జరుగుచున్నవి. ఈ శబ్దతాడనాలు బలపూర్వకంగా తమ ఫలితాలను కనుపించవు. ఒక కుక్క తనకాలినవ్వడివల్ల ఒక పెద్దవంతెననుగూడ కదలించినట్లు చిరువావృత్తులవల్ల అవిఫలితాలను చూపింపగలవు.

వివిధరకములైన ప్రసరణ పరిశీలనాకార్యములకు అల్ట్రాసోనిక్సును వుపయోగపరచుచున్నారు. శబ్దం ప్రతిధ్వనించే ఒకవిధమగు యంత్రమువల్ల గ్రుడ్డివారు తమ మార్గాలలోని అడ్డంకులను కనుగొనగలుగుచున్నారు. కర్మాగారాల్లో పెద్దలోహపుపొరల మీద పగుళ్లు, కలుషాలు శబ్దతరంగాల మూలకంగా తెలుసుకొనుచున్నారు. పగుళ్లులేని లోహపు అచ్చులు ఎప్పుడైతే కర్ణాటకమైన ఈ శబ్దతరంగాలు దారనిల్లితే అప్పుడే ఒక ప్రత్యేకమైన ప్రతిధ్వని ఇవ్వవనియూ అవి శబ్దవిస్తృతముద్వారా కనుగొనవచ్చుననియు మిషిగాన్ విశ్వవిద్యాలయానికిచెందిన ఫ్లాయిడ్ ఫైర్‌స్టోన్‌గారు తెలిపియున్నారు. ఆ ప్రతిధ్వని నిర్దుష్టముగా లేనప్పుడు అలోహంలో ఏదో లోపం వున్నట్లు వూహింపవనగును.

బ్రిటిషుశాస్త్రీయ పరిశోధనశాఖ కార్యదర్శి ఎడ్వర్డు అపిల్టన్‌గారు అల్ట్రాసోనిక్సుద్వారా గుడ్లను వలనచేయవచ్చునని సంపాదేశారు.

ఆహారాన్ని ఎన్నోకాలాంపాటు దాచేపద్ధతుల్లో గూడా మార్పులువచ్చేటాయి. ఈపరిశోధనలు వ్యాపారదృష్ట్యాలాభసాటి అయ్యేపక్షంలో ఆహారపదార్థాల వద్దకులో ఒక విప్లవం అన్నమాట. పాలు, పండ్లు, కూరకాయలు చెడకుండ తాజాగా ఎన్నిరోజులైనా దాచుకోవచ్చు. ప్రపంచంలో ఏదిగ్వాగాని శైనా ఎగుమతిచేయవచ్చును.

నవజీవన వతాల్లో అల్ట్రాసోనిక్సు చొచ్చుకొనుచున్నది. దానిలో ఇంకాని నోపరినామాలు అవల లోకి రాగలవు.

—యు. ఎస్. ఐ. ఎస్.

వుమ్మడి వెలిగండ్ల

మునసబు, రివిన్యూ యినస్పెక్టరు ఎన్నాళ్లనాటో గ్రామంలో గింజలు వసూలుచేసి తల్పుమాట, లోన సమాట ససేమిరా అంటారట విచారణచేసే దిక్కులేదా?

పొట్లపాడు వుత్సవము

రామయోగి వుత్సవము జోరుగా జరిగింది. యీ సారి తెనాలి నాటక కెల్లుకూడా వచ్చాయి. ఇరిచేటి వెంకటేశ్వర్లగారియతో రోటుండకుండా పోయారు. రావిపాటి మహానంద ఆధ్వర్యాన, చందవరం కోటయ్య, శేషయ్య వగైరాలు కాంగ్రెసు ప్రచారం రైతుకూలీ ప్రజారాజ్య ఆశయాల బోధించిరి.

బిటా కేఫిన్

తలనొప్పి బిళ్లలు

అన్ని నొప్పులను, జ్వరములను కుదుర్చును.

తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్ర లేకుండుట, కీళ్లనొప్పులు, మలేరియా, ఋతు బహిష్టునొప్పులు, అలసట, వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును. వాడుకొను విధము పొట్లములో నుండును.

పొట్లం 3 బిళ్లలు 1 అణా



బిటాలాక్స్

(చాకులెట్టు భేదిబిళ్లలు)

సుఖవిరేచనౌషధము.

ఇది చాక్‌లెట్ భేదిబిళ్లలు, సుఖవిరేచనము కలిగించి మలబద్ధమును పోగొట్టి మంచి జీర్ణశక్తినిచ్చును.

పొట్లం 2 బిళ్లలు 1 అణా



అన్నిచోట్ల దొరకును.

స్టాకిస్టులు:—దాదా అండ్ కంపెని., పి. టి. మద్రాసు

తయారుచేయువారు

BOMBAY TABLET MANUFACTURING CO.,

POST BOX NO. 2092. BOMBAY. 2.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి:	తిరుచినాపల్లి బ్రాంచి:
7, సారంగపాణికోవిల, తూర్పువీధి.	16, వుగాయనిశెట్టివీధి, తెప్పకుళం P. O.

అన్ని మందుల షాపులలోను దొరకును.

చెన్నూరులో (గూడూరుదగ్గర)
13—2—48 రాత్రి 9 గం. శుక్రవారము
స్వామి పూర్ణానంద డ్రామెటిక్ థియేటర్స్
[సురభి] వారి
మాయల మరాఠీ
తెలుగునాటకము
:: ప్రఖ్యాత నటీనటులు ::
శ్రీ నాగేశ్వరరావు - శ్రీమతి చెల్లాయమ్మ
శ్రీమతి కాంతారంబ వగైరాలు నటించెదరు

గమనిక

8.వ పేజీలో ప్రకటించబడిన "మహాత్ముని అవతార సమాప్తి" అను విషయము శ్రీ దిమ్మగడ్డ వెంకటేశ్వరరావుగారు వ్రాసినది.

జమీన్ రైతు
సర్వజిత్ పుష్య బహుళ పాడ్యమి
13—2—1948 :: శుక్రవారం

ఆంధ్రనాయకులలో ఐక్యత

చేరువనున్న భవిష్యత్తులో ఆంధ్రరాష్ట్రం సిద్ధించనున్నది. సమీప్యభావిలో ఆంధ్ర యువతీయువకుల తియ్యటికలలు, కవికుమారుల పూహాగానాలు, గ్రామీణప్రజ అవ్యక్త వాంఛలు ఫలప్రదం కానున్నవి.

ఆంధ్రకు కేమికొదువ? కావలసినంత కోస్తా వున్నది. విశాఖపట్టణంవంటి నౌకాశ్రయం దక్షిణాపథంలో నేలేదు. నదీసంపదకు లోటు లేదు. గౌతమీ కృష్ణా పినాకినీ నదులు మన గడ్డను తడిపి సస్యశ్యామలం చేస్తూవున్నవి. అపరిమితమైన జలోద్భవ విద్యుచ్ఛక్తి మనది కాగలదు. భూగర్భంలో అమూల్యమైన ఖనిజసముదాయం వున్నది. నెల్లూరుజిల్లాలో అభ్రకంమొదలుకొని విశాఖజిల్లాలో మాంగనీసువరకు వివిధరకాలైన వస్తుతతిని భూమాత మనకిస్తున్నది. పాడిపంటా సమృద్ధి. "సుజలాం, సుఫలాం, మలయజశీతలాం" అటూ కీర్తింపదగిన ఆంధ్రసీమ: దీంలో చాల రాష్ట్రాలకంటే ఎన్నోరెట్లు ఎక్కువగా స్వయంసంపూర్ణం. స్వయంపోషకంగానున్న ఆంధ్రసీమ, త్వరలోనే స్వయంనిర్ణయం చేసుకోబోతున్నది. తన ఇంటిని తానే చక్కజేసుకోబోతున్నది. స్వీయరూపురేఖలు తానే దిద్దుకోబోతున్నది.

ఎప్పటికంటేగూడా నేడు ఆంధ్రనాయకత్వములో ఐక్యతకు ఆవశ్యకత వున్నది. కలబలుకోకుని మనసావాచాకర్మణా సహకరించి పనులు చక్కజేసుకోవాలి. మన అనైక్యతే మనలనింతదూరం తీసుకొనివచ్చింది. కనీసం నేటైనా పవిత్రమైన మహాత్ముని ఆత్మకు శాంతిచేకూర్చుటకైనా మననాయకులు ఒకటిగావాలి. ఆంధ్రకేసరి ప్రకాశం, రైతుబాంధవుడు రంగా, జాతీయోద్యమ చరిత్రకారుడు పట్టాభి, మద్రాసు మంత్రివర్గంలోని ఆంధ్ర నాయకులు అందరూ ఒకటిగావాలి. స్పర్థలంతా పాతిపేయాలి. రాష్ట్ర భవిష్యత్తును గురించి ఆలోచనలను ప్రారంభించాలి.

గతానుభవంనుంచి గుణపాఠాలు నేర్చుకోవడమే బుద్ధిశక్తికి లక్షణం. మన అనైక్యతవల్ల మనకెన్నో అన్యాయాలు జరిగాయని మన గతానుభవం చాటుతున్నది. ఉమ్మడిరాష్ట్రం చెక్కినప్పుడు ఆంధ్రభాగాల నేవిధంగా అరాష్ట్రానికి దత్తంచేశారో ఇంకా మన స్మృతిమార్గాలంతో పచ్చగానున్నది. విద్యావిషయాల్లో నైతేనేమి, డెవలప్‌మెంటు స్కీములు, ప్రాజెక్టుంనిర్మాణం విషయంలో నైతేనేమి మనం రాష్ట్రంద్వారా వచ్చే ఆదాయంగూడా తమిళులే ఖర్చుపెట్టుకున్నారు.

మన నాయకులలోనేకాదు అయిక్యతావసరము. రాయలసీమ - కోస్తాప్రాంతాల మనస్పర్థలు గూడ మటుమణగాలి. అప్పుడే మన దేశమాతశక్తి అధికంకాగలదు. భూతకాలాన్ని విస్మరించి భవిష్యత్తును దిద్దుకోడానికి వర్తమాన ప్రయత్నం ప్రారంభించాలి.

సరిహద్దు నిర్ణాయకసంఘాలు అవసరంలేకుండానే ఉభయపక్షాలకు సమాధానసూచకంగా హద్దువిర్ణయం జరగాలని కీర్తిశేషుడగు బాపూజీ చివరికోరిక. ఆయనఆశయంమేరకే తమిళనాడుకు సంబంధించిన వివిధ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు క్రొత్తఢిల్లీలో యిష్టాగోష్టిచర్చలు గడిపారనడం ముదావహం.

రాజాజీ జన్మదినోత్సవాలను జరిపేటప్పుడుకాని తమిళ కవిశిఖామణి సుబ్రహ్మణ్య భారతి స్మృతిపూజ జరిపేటప్పుడు తమిళనాయకులు చూపించిన ఐక్యత మనకెంతో ఆదర్శప్రాయం. ఆవిధంగా ఐక్యంగా మనరాష్ట్రములో ఒక కవిపూజగూడా జరుగలేదు. అధమపక్షం ఈనాడైనా మనలలోని భేదభావాల అణగద్రొక్కి ఏకాభిప్రాయాలు రావాలి.

కాని ఈవిషయంలో వేదాభిప్రాయం రాక తప్పదు. న్యాయదృష్ట్యా నిష్పాక్షికంగాపోవాలంటే అన్నివిషయాలు చారిత్రకంగా సాంఘికంగా సాంస్కృతికంగా, అన్ని కోణాల ద్వారా సమగ్రంగా ఆలోచనలుజరిపి తీర్మానాలకు రావాలి.

ఆంధ్రనాయకులు, ఆంధ్రప్రజా ప్రీతిపాత్రులు అందరూ ఏకాభిప్రాయంతో ముందొక నిర్ణయానికివచ్చి కేంద్ర కాంగ్రెసు ఆదేశాల ప్రకారం ప్రభుమతర్యలు సాగకొంటారని ఆశిస్తున్నాం.

విమర్శలు - విశేషాలు

కుట్ర వివరాలు ఒకటివెంబడి ఒకటి బయల్పడే కొద్ది ప్రధాన సూత్రధారులుకూడా రంగంలోకి వస్తున్నారు. నిజమైన నేరస్థుడు గోడ్సేకాడు. పరిరంగంలో అతనొక పాత్రమాత్రమే. కొందరు సంస్థావాదులంతా ఈ కుట్రలో భాగ్యమున్నదన్న పూహ ఇటీవలి సంఘటనలు బలపర్చేందుకు చేస్తున్నవి. ఒక సంస్థానంవెంబడి మరొక సంస్థానం తన పాపభారాన్ని మోయలేక బయలుపరుచున్నది. అల్వార్ భరత్‌పూర్ల కుట్రయొక్క గొలుసులో మొదటి లింకులే. ఇంకా వెలుతురులోకి రావలసిన బండారం చాలవున్నది. ఇంకోరు గ్వాలియర్లలోకూడా ఈకుట్ర ఏదరి రూపాలు పొందిందని ప్రకటించబడింది.

... ...

చాల దినాలనుంచి రాజపుటానా, మధ్య ఇండియా సంస్థానాలలో భారత ప్రభుత్వమునకు ప్రతికూలంగా తీవ్రప్రచారం జరుగుతూవుండినది. రాజపుత్ర క్షత్రియులు మళ్ళి ఢిల్లీలో ప్రభుత్వం ఎలా యుండాలన్న వివాదం ప్రతిధ్వనిస్తూవుండినది. ఈ సంస్థానాల్లోని ప్రభుత్వాలు బహిరంగంగా వరోక్షంగా మద్దతూ యిస్తూవేవుండినవి. ఈకొత్త పోకడలు ఇండియా ప్రభుత్వానికి తెలియకపోలేదు కాని పరిశీలనాభావాలతో విద్వేషపూరితమైన ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రభుత్వం ఏమీచేయ సాహసించలేక పోయింది.

... ...

గాంధీమహాత్ముని మరణం ఈ దుష్టవాతావరణానికి ఆమోఘమైన విరుగుడుగా పనిచేసినది. నేరస్థుల తలలమీద ఆకసిపాతం పడినట్లయినది. త్రాసు ఒకపట్టునుంచి మరొకపట్టుకు దూగింది. మహాత్ముడు సజీవుడుగా తన పుపవాసప్రతాలు, మౌనముద్రలు, యాత్రలు, ప్రార్థనలద్వారా సాధించలేని కార్యం మహాత్ముడు మరణించి తన ఆత్మశక్తి ప్రసారంచేత సాధించగలిగినాడు.

• • •

ఈనాటైనా భారతప్రభుత్వం ప్రమాదాలను గుర్తించాలి. ఢిల్లీకి చేరువగానున్న ఈ సంస్థానాలలో బాజావల్లిన ప్రభుత్వాలనునుగత క్షంతవ్యం కాదు. ఆ మహారాజాలనంతా పదభ్రష్టులజేసి చేరువనున్న రాష్ట్రాలలో కలిపివేయడం సముచితం. అలా చేయకపోతే ఢిల్లీలోని ప్రజాకీయ ప్రభుత్వం యొక్క స్థిరత్వానికి అస్తిత్వానికి లోపమురాగలదు. కుట్రలకు, సంకుచితసిద్ధాంతాలకు ఆకరంగావున్న ఈ ప్రాంతాలను ఎంతత్వరగా తుడిచి కుట్రించేస్తారో అంతమంచిది. యుక్తముకూడా.

మహాత్ముని అస్థి నిమజ్జనదినం

నెల్లూరు

పట్టణంలోని చాలామంది ప్రజలు వేకువనే పెన్నలో మునిగి, వివిధ మతగ్రంథ పఠనము గావించిరి. ఎంతోమంది ఉపవాసములుండిరి.

సాయంకాలం పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యాన గాంధీవిగ్రహపుత్సవం. కాలేజి మైదానంలో తిక్కవరపు రామిరెడ్డిగారి అధ్యక్షతన బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగినది. కస్తూరిదేవి విద్యాలయ బాలికల బాపూజీ సంస్మరణ. తెలుగు - గుజరాతీ గీతాలు. ఖొరాను, భగవద్గీత శ్లోకపఠనంతో సభాకార్యక్రమం ప్రారంభమైంది.

సభలో అధ్యక్షులు రామిరెడ్డిగారు బాపూజీ వుద్యమ ప్రాశస్త్యాన్నిగూర్చి చెప్పి సింహపురిలో ఆయనకు స్మృతి చిహ్నంగా ఏదోఒక సార్థక కార్యమును కొనసాగించుటకు రామిరెడ్డి, ఏ.సి. సుబ్బారెడ్డి, బొమ్మా శేషురెడ్డి, జిల్లాలలోని యం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సి. లతో యింకా ఇతర ప్రముఖులతోగూడిన ఒకకమిటీని ఏర్పరచినట్లు నుడివిరి.

మహాసభలో శ్రీమతి కనకమ్మ, శేషురెడ్డి, గోపాలరావు ప్రభృతులు మాట్లాడిరి.

ఖాజీ అన్వారిగారుపన్యసిస్తు. మహమ్మదీయుల అస్తుడు గతించినందుకు ముఖ్యంగా తాము చింతించవలసిన విషయమని భారత ముస్లిములందరు ఆయన ఆదర్శాలు ఆచరణలోపెట్టుటకు కృషిచెయ్యాలని, ముస్లింలందరు అధిక సంఖ్యాకులగు హిందువుల సౌహార్దాలను సంపాదించాలని హెచ్చరించిరి

సభకు దాదాపు 10, 15 వేల ప్రజలు హాజరయ్యారు. యిటీవల యింత పెద్ద జనసమూహం కూడినదిలేదు. రఘుపతిరాఘవ గీతంలో సభ సమాప్తమయింది.

— మా విలేఖరి.

అన్నదానాలు

12 వ తేదీ కొత్తహాలువద్ద అహ్మద్ ఖాన్, సాహెబ్ వైష్ణవద్ద బాలా రజకసంఘమువారు, నారాయణరావుపేటలో గుండాల పేరారెడ్డిగారు. సుబేదారుపేటలో షేక్ అతీక్ సాహెబుగారు. సంతపేటలో అంజనేయస్వామివీధిలో, ఆపేటలోని పువ్వాటి సుబ్బరాయుడు శెట్టిగారు, నవాబుపేటలో హరిజనసేవా సంఘమువారు పేదలకు అన్నదానంచేశారు. హరిజనులతోపాటు పవర్ణులుకూడా పాల్గొన్నారు. కుక్కలగుంటలో అంకమ్మదేవస్థానం తరపున, కృష్ణమందిరముపేటలో ఎదుకోళాయిందగ్గరగూడా పేదలకు అన్నదానం జరిగినది.

13 వ తేదీ పత్తేఖాన్‌పేటలో భాగవతుల శేషయ్యనాయుడుగారు, బారకాసులో ముస్లింలీగువారు, మూలపేటలో ధర్మరాజదేవాలయంవారు అన్నదానాలు చేశారు. దాదాపు 10 వేలమంది పేదలకు అన్నదానం జరిగినది.

తోటపల్లిగూడూరు

ఫిబ్రవరి 12 వ తేదీ పుణ్యదినమందు తోటపల్లి గూడూరులో వెయ్యమందికిపైగా పేదలకు అన్నదానం జరిగింది. హరిజనులతోకూడిన మూడువుత్సవములు దేవాలయములోకి ప్రవేశించినవి. పొణకా పట్టాభిరామిరెడ్డిగారు బహిరంగసభలో పువన్యసించుచు బాపూజీ జీవితచర్యములు పేర్కొనిరి.

అస్థులు కృష్ణలో కలుపుట

అది బెజవాడ మహాపట్టణము. రేపు ఆంధ్రరాష్ట్ర ముఖ్యపట్టణంగా విరాజిల్లబోతున్న దివ్యనగరము. కృష్ణవేణీ పావనతోయంతో పవిత్రీభూతమైన దివ్యస్థలము:—

12-2-48 తేదీ ఉదయం చరిత్రాత్మకమైనదినం. రాష్ట్రకాంగ్రెస్ ఆఫీసునుండి గాంధీజీఅస్థుల బ్రహ్మాండమైన పూరేగింపు బయలుదేరింది. చక్కగా అలంకరించబడిన ఒక లారీలో అస్థులపాత్రను యెత్తుగావుంచిరి. పూలమాలలకుఎడాతెంపలేదు. ఈ వేదికపై, మంత్రి కళా వెంకటావు, ఆచార్యరంగా కూర్మయ్య మంత్రి, కాశేశ్వరరావునాయుడు కూర్చుండిరి. రథముముందు మిలిటరీపోలీసులు బారులుతీరి నడిచిరి. రథంవెనుక ముఖ్య కాంగ్రెసునాయకులు, దేశసేవికాదళాలు, పురప్రముఖులు, ఉద్యోగవర్గం నడిచింది. 'రఘుపతిరాఘవ రాజారాం' భజనలతో మారుమోగింది.

అప్పటికి 12 గంటలైంది. ఊరేగింపు లక్షజనంతో కృష్ణవేణీ శ్మశానఘట్టం ప్రవేశించింది. చితాబికి కర్మచేయు కళా వెంకటరావుగారు ఒక ధోవతితోమాత్రం శాస్త్రోక్తకర్మను పౌరోహితుని ద్వారా నిర్వహించిరి.

కృష్ణానదిలో ఒకపడవపై చక్కగ అలంకరింపబడిన విమానంలోకి ఈ అస్థులపాత్రను వెంకట్రావుగారు తీసుకొనిపోయిరి. కూడ కాళయ్య, రంగయ్యగార్లుకూడ ఎక్కిరి. లక్షజనం మారుమోగింపు రాం! రాం!! శబ్దములతో బాపూజీ అస్థులను వెంకటరావుగారు కృష్ణానది మధ్యలో కలిపిరి.

అంతా నిశ్శబ్దం. లక్షహృదయాలమంది ఆవేదన, కన్నీటిప్రవాహానికి అంతులేదు. ఆ మహాదృశ్యం చూచిన దేవతలుకూడ కన్నీరుగార్చారు. బాపూజీ యాత్ర అస్తమించింది. అస్థికలు గంగలోకలిసినవి. తేజోవంతమైన ఆత్మ భగవంతునిలో విలీనమైపోయింది. కాని మూర్తిమాత్రం 40 కోట్ల భారతీయులలో కనులు మూసినా తెరచినా కానవస్తూనేవుంది. ఈ మహాదృశ్యమంతా అప్పుడే సినిమాచిత్రంలోకి ప్రతిబింబింప చేయబడింది.

ఆనాడు బెజవాడంతా నిశ్శబ్దంతో తాండవించింది. చీమ చిటుక్కుమనలేదు. నగరమంతా హర్తాళు. సినిమామందిరాలతోకూడా అన్నీ పుపవాసమే.

సాయంత్రం బ్రహ్మాండమైన సభ. రంగాజీ అధ్యక్షం, గీతా-ఖొరాన్-బైబిల్ పఠనము.

రఘుపతిరాఘవ రాజారాం ప్రారంభం హిందు ముస్లిం ఏకహో. హరిజనసేవ. ఖద్దరు. ఈనిర్మాణ

కొరవ 7 వ పేజీలో—

ఇనమడుగు

11 వ తేదీ ఇనమడుగు గ్రామవాసులు పేదలకు అన్నదానం చేశారు. గాంధీ పుత్సవం, గరె సత్యనారాయణగుప్తగారి గాంధీ జీవిత నివేదనము జరిగినది

వ్యవసాయ ప్రదర్శనం

రంగనాయకస్వామి తిరునాళ్ళ సందర్భంలో నెల్లూరులో తాలూకాకచ్చేరి ఆవరణంలో మార్చినెల 25, 26, 27 తేదులలో జరుగును. దక్కనీ వ్యవసాయవస్తువులు, మొక్కలు, విత్తనములు, కాయలు పశువులు. కోళ్లు తీసికొనివచ్చు జనాసుకులు పొందవచ్చును.

నెల్లూరు వుత్తరాలు

—— విమర్శకుడు ——

లంచాలు

ఇది పెద్ద ప్రశ్న!

ప్రజాప్రభుత్వం వచ్చిందేగాని యీ అవినీతి పోగొట్టలేకపోతున్నది.

కాదు; ప్రభుత్వంమాత్రం యేంచేస్తుంది ప్రజా సహకారంలేందే!

ప్రజలు తమదార్యత తెలుసుకున్నప్పుడే ప్రజా ప్రభుత్వం సాగుతుందికాని, లేకపోతే ప్రజాప్రభుత్వానికి అర్థంలేదు.

"బోర్డువారు మావూరికి రావటంలేదండి" అని పిర్యాదు—

తీరా విచారణకు వచ్చేసరికి "నాకోటకారు కూడు పోతుందిరాబో" అని కాళ్ళు కడుపులు బట్టుకోవటం—

"సరిగ్గా వారానికి 4 పర్యాయాలుగూడా వస్తున్నాడండీ" అని స్టేటుమెంటు—

గోవిందా- దారిదారిని అడిపోతుంది; ఆవానేమో ఆవారంమొదలు అవసరంలేకుండా మొగిస్తారు. ఇక పిర్యాదుకు అవకాశమెక్కడిది?

ప్రజలందర్ని నెంకు యాత్రాయాపాయలు అతనికి తీరమిస్తున్నప్పుడు అతను తనయ్యాటి తాను సరిగ్గా చెయ్యాలనా? పోనీ అతను చేయలేదనుకో. చేయించుకోదానికైనా ప్రజలకు, లేదా వారినాయకులకు తెలియాలంగదా? ఇంకా అలాంటి బాధ్యతలు తెలియక పోతేస్వాతంత్ర్యానికి అర్థమేలేదన్నమాట.

అసలు అతీతం ఎవరో యున్నారని, తనదికాదనీ అనుకోవడంవల్లనే యీబాధ్యతారహిత ప్రవర్తన జరుగుతున్నది. ఇకనైనా బాధ్యతనెరిగి నడుచుకోండయ్యా! దేశంకై నడ్పిపోరాదు.

• • •

ఈమధ్య గూడూరు తాలూకా చిల్లకూరువారు తమకు వలలు లేనందున 5, 6 పుట్ల గింజలు నెల్లూరు తాలూకా దమ్మాయపాళెం ప్రాంతంనుండి రహస్యంగా కొనుక్కొనిపోతుంటే తనవద్ద కొనలేదని ఒక నాయకురాలు యీర్ష్యతో పట్టిచ్చినట్లు రు 800 ల రూపాయలు వాళ్ళవద్దనుండి దులిపినట్లు అందులో ఒక అధికారిధాగం ఒకవందని, తక్కినదిరలాకొంతెం పంచుకున్నారనీ రహస్య వార్త.

ఆటు తిండికిలేక పొట్టదరకు కొనుక్కొన్న ఆరైతుగాని, కష్టపడి పండించి అమ్ముకున్న యీ రైతుకుగాని కాకుండా మధ్య దళారీలు రు 800 లు కొట్టివేశారట.

రామ! రామ!! ప్రధాని ఓ. రామస్వామిరెడ్డి! ఆర్థిక మంత్రి ఓ గోపాలరెడ్డి! మీ కళ్ళముందర, మీరాజ్యంగంలో యీలాటి దోపిడీలు జరుగుతుంటే కళ్ళ మూసుకొని కూర్చున్నారేమయ్యా!

ఇక్కడి అధికారులంతే లంచాలు పట్టకుండా మనే కొంతవున్న ఉద్యోగేడీ? అందరు కప్పిపెట్టే వారే!

సి. ఐ. డీ డిపార్టుమెంటు వున్నదనిపేరు ఏం పని జరుగుతున్నదో దేముడికెరుక? బండి శ్రీహరి రావునాయుడో, బె. వెంకటనారాయణరావు నాయుడో గార్లవంటి వ్యక్తులుంటే చకపకాయించకపోయినారా?

చివరకు యీమాటలు అన్నందుకు మామీదకు ఒరికేవారేగాని విచారించే దిక్కేదీ?

మైకా స్మగ్లింగును పట్టుకున్న స్త్రీలఆఫీసరు మస్తానగారి ఏమైంది?

ఓ గుడ్డిప్రభుత్వమా, కళ్ళుతెరవవమ్మా!

'ఈనాడు'

ఆంధ్రనాటక కళాపరిషత్ నాటక పోటీలలో ప్రథమ బహుమానంపొందిన ఆచార్య ఆత్రేయ గారు రచించిన "ఈనాడు" నాటకం, నెల్లూరు లలితాకళా నిలయంవారి ఆధ్వర్యాన వెంకటగిరి అమెచూర్సు ఆర్టిస్టు అసోసియేషన్‌వారు 15 తేదిటౌను హాల్లో ప్రదర్శిస్తారట.

కళ్ళున్నవాళ్ళు, రసగ్రాహులు పాఠకులు, కళారాధకులు చిర్శించి గుణముంటే ప్రోత్సహించండి!

వ్యవసాయకూలీలసమ్మె

నెల్లూరుతాలూకా కొత్తపాళెంలో కూలీలు పన్ను ఆగ్రహమైన రైతులను పట్టుకొని కొట్టినారనీ, కుప్పలు తగులబెడతారేమోనని గ్రామం భయకంపితమై వుందనీ వార్త—

ఉద్యోగులు జీతవసర్య తీసుకోబోతే బాధంలేదు

ముస్లిం-సోదాలు

నెల్లూరుజిల్లా ముస్లింలీగు అధ్యక్షుడు అన్వారి సాహెబ్‌గారియిల్లు, సెక్రెటరి గులాం వసదర్‌గారి యిల్లున్నూ 11 తేది సోదాచూచినారు. అన్వారిగారి వద్ద రెండు ఫైల్లు తీసుకపోయినారు. సెక్రెటరివద్దులో వుండిన, ఆతనసోదరుడు ఇండియాయూనియన్ ఏర్ ఫోర్సులోవున్న గులాం ఆహమ్మద్ వ్రాసిన జాబొకటి దొరికినది. అది ఆక్షేపణీయంగావున్నట్లు తెలుస్తున్నది.

పైడా అరెస్టులేదు

ఆంధ్రపత్రిక వ్రాసినట్లు పైడా సుబ్బరామయ్యగారి అరెస్టు జరగలేదు.

దొంగుడు కేసులు

8—2—48 తేది కనుమూరులో గంజాయివున్న దనే నేరంక్రింద వయ్యద్ యిబ్రాహిం, షేక్ హుసేనులను ముత్తుకూరు ప్రొహిబిషన్ పోలీసులు అరెస్టుచేశారు.

అధికారవర్గం

నెల్లూరు సబ్‌మేజిస్ట్రేటు కె. నారాయణరావుగారిని నెల్లూరు డిప్టీ తాశీల్‌దారుగా నియమించి, సత్యరామయ్యగారిని సబ్‌మేజిస్ట్రేటుగా వేశారు. నారాయణరావుగారు దారుణంగా కనిపించినా "ఆత్మబుద్ధి సుఖం చైవ"గా నడుచుకున్న వారేగాని, "పరబుద్ధి వినాశాయ"గా ప్రవర్తించలేదు. అందుకు సంతోషం. అధికారవర్గానికి యే యేర్పాటు కావలసియున్నా తుదుం మొదలు దేవతార్చనదాకా మన నారాయణరావుదే.

సత్యరామయ్య విషయం ముందుగా నన్నేమి చెప్పమంటారు?

కుప్పలదహనం

కసవత్తిపాడులో 7 తేది రాత్రి పొన్నపోలు రామిరెడ్డిగారి తాలూకు రెండు ధాన్యంకుప్పలు తగులబెట్టబడినవట. 25 పుట్లధాన్యం నష్టం.

ఫైర్ యింజను ఒకటి చెడిపోయిందట, మరొకటి సరిగ్గా పనిచేయక 4 గంటలు ఆలస్యమైందట. గోయిందా-అంతా భస్మీపటలం.

కరువులో అధికమౌవతున్నట్లు ఆహారకొరతదినాల్లో గూడా యీలాటి దారుణకృత్యాలా?

ధాన్యంధరలు

కొత్త మొలగొలుకలు పు. 1 కి రు 175 లవరకు కొంటున్నారు.

7 తేది రాత్రి దమాయపాళెం నుండి పరారీ బోతున్న ధాన్యములను రామమూర్తిగారు పట్టుకొనిరట.

శ్రీ గోపాలరెడ్డిగారి కార్యక్రమం మారింది

16 తేది నెల్లూరులోను, కావలిలోను, మంత్రి గోపాలరెడ్డి-భక్తవత్సలంగారల ప్రోగ్రాము రద్దు.

కాని భారత ఆహారమంత్రి జయరాందాస్ దౌలత్‌రాంగారు 14 న మద్రాసు వస్తున్నందువల్ల మంత్రులందరు అక్కడ వుండవలసినట్లు ఏర్పడ్డ కారణంతో తమ ప్రోగ్రాం మార్చుకున్నట్లు శ్రీగోపాలరెడ్డిగారు నిన్న సాయంత్రం ప్రత్యేక టెలిఫోను ద్వారా మాకు తెలుపుతున్నారు. శ్రీ రెడ్డిగారు సిలోనునుండి 16 తేదీ మద్రాసు వస్తారట.

గూడూరు సంగతులు.

6 తేది అరెస్టుచేసిన 7 మందిలో ఉ. గోవిందరాజులు, కె. రామసుబ్బారెడ్డి, కె వి. కృష్ణయ్యగార్లను ఒదిలేసి మిగత నలుగురిని వేలూరుకు తీసుక వెళ్లారు.

8 తేది వాకాటి శేషయ్యరెడ్డి, మన్నారు కృష్ణారావు, వల్లీ ఆదిశేషయ్య యీ ముగ్గురను అరెస్టుచేసి 7 తేది వేలూరు జెయిల్లకు తీసుకపోయారు.

గూడూరుకంటే వేలూరులోనే యీ అరెస్టయినవారికి హాయిగావుంటది. అయినా త్వరలోనే వీరందరిని తరిమివేస్తారని అనుకుంటున్నారు.

ఈ అరెస్టులంతా చూచేవాళ్ళకు తమాషాగావున్నందున కొంతమంది పిల్లలు నేనుగూడ ఆర్. యస్. యస్. అని చెప్పుకుంటున్నారు.

• • •

7 తేది రాత్రి తూర్పువీధి బ్రాహ్మణశ్రేణికోసన చేంట్లోవేసియుండిన పిడేలుకొట్టిన కుప్పలు 5, 6 కలిసివుండినగుడ్డను ఎవరో పనిలేనిమంగలి తగులబెట్టారు. అయినా పుట్టికిపైనవడ్లుపనువుంటోటికారి గర్జి పోయిందిగదా.

—మా. వి.

సిలోనా స్వాతంత్ర్య విజయోత్సవాలు

లంక స్వాతంత్ర్యమైన సందర్భంలో, 10 తేదినుండి స్వాతంత్ర్యోత్సవాలు ఆర్భాటంగా జరిగాయి. మద్రాసు ప్రభుత్వంతరపున వుత్సవాలకు మంత్రి గోపాలరెడ్డి, సూర్యనారాయణ—గ్లు పోయున్నారు. గత ఆగష్టు 15 తేది భారతస్వాతంత్ర్య విజయోత్సవాల సందర్భంలో చూడగలిగిన వుత్సాహం, వేడుకలుగా మొన్న సిలోనులో చూడగలిగారట మన మంత్రులు. భారతజాతి సర్వసమ్మతగంలో మునిగివున్నది కాబట్టి, మద్రాసు మంత్రిని అక్కడ ప్రభుత్వ కార్యక్రమాల్లో తప్ప, ఇతరపాటిల్లో పాల్గొనలేదట 11, 12 తేదులలో గోపాలరెడ్డి ప్రభృతులు సిలోనాలోపికేండి, అనూరాధపురం, నెవిల్లి (పురకమందలంవలె ఢిల్లీ నైన కొండప్రదేశం) దర్శించారు.

—మా. వి.

(6 పేజీ కొరవ)

కార్యక్రమాన్ని 1921 లో బాపూజీ కాంగ్రెసుచేత ఆమోదింపించింది యీ బెజవాడలోనని "నాయకులు జ్ఞప్తికి తెచ్చిరి. రంగా, కళా, కూర్మయ్య, కాశేశ్వరరావు, దుగ్గిరాల, వంపతిరావు ప్రభృతులు ఉపన్యసించిరి. రాత్రి 9½ గంటలకు గాంధీ ధ్వనులతో సభ పరిసమాప్తమైంది. ఓం శాంతి శ్శాంతిః.

—ఇంద్రగంటి.

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట—

మణీటాకీస్‌లో—

15—2—48

ఆదివారం ప్రారంభం

శారదాప్రొడక్షన్సువారి

పల్నాటి యుద్ధం

★

ఆంధ్రదేశాన్ని ఒకనాడు
పౌరుషవంతంగా వెలిగించిన
అమరగాధ—

అ బాలుడు,
అ నాయకురాలు,
అ బ్రహ్మనాయుడు,
అ మగువమాంచాల,

గారల కీర్తిచంద్రికలు
తిరుగా జ్ఞప్తికి తెచ్చుకొని
పులకాంకితమగు
శుభదినాన్ని దర్శించండి

★

వ్యవస్థాపకులు
గూడవల్లి రామబ్రహ్మంగారు

డాక్టర్ జి. వి. సుబ్బారావు
(బ్రహ్మనాయుడు)

కన్నాంబ (నాయకురాలు)

గారలు నటించిన మహోజ్వల చిత్రరాజం

— తక్కిన తారాగణం —

నలగామరాజు — వెంకటేశ్వరావు
నరసింగరాజు — లింగమూర్తి
కొమ్మరాజు — డాక్టర్ సీతాపతిరావు
మలిదేవరాజు — సదాశివరావు
బాలుడు — నాగేశ్వరరావు
అలరాజు — కుటుంబరావు
కన్నమదాసు — వి. కోటేశ్వరరావు
వీరారెడ్డి — లింగం సుబ్బారావు
సుబ్బన్న — వంగర వెంకటసుబ్బయ్య
మాంచాల — యస్. వరలక్ష్మి
పేరమ్మ — చంద్రి
కోయపిల్ల — నారీమణి
నాట్యకత్తె — రాజబాల
ఐతాంబ — విశ్వేశ్వరమ్మ
రేఖాంబ — అన్నపూర్ణ
అన్నమ్మ — గంగారత్నం

డైరెక్షన్
ప్రసాద్.

ఫేమస్ ఫిలిమ్సు సర్క్యూట్ వారి విడుదల.

కావలి డి. ము. కోర్టులో

E . P. No 131/47

O. S. No. 308/46

నాయుడు రామచంద్రారెడ్డి .... వాది

పుచ్చలపల్లి శంకరారెడ్డి .... ప్రతివాది

యీ నెంబరున యిందు క్రిందవివరించిన ఆస్తి కోర్టు వారిచేత తే 12.4.48 దీన యీలం వేస్తారు యీలంలో పాలుపెట్టుకొనవచ్చును.

కావలి తాలూకా సోమశిలపురం కోత్రియం గ్రామం 383 ను పట్టా ప్లాను సర్వే 71 ను యి. 32.62 ల్లలో ప్రతివాది హక్కుగల అంచ్రికి చేను అను పైరీ కముపకు హద్దులు.

తూర్పు కోత్రియం పొరంబోకుగుంట దక్షిణం పాలు దంకాలువ, పడమర పుచ్చలపల్లి రాఘవరెడ్డి భూమి ఉత్తరం పుచ్చలపల్లి వెంకటసుబ్బారెడ్డి తాలూకు భూమి యీ హద్దుకోవి సుమారు యి. 1.30 ల్లల ఖరీదు 760-0-0.

యం. దశరథరామిరెడ్డి.
డిక్రీహోల్డరు ప్లీడరు.

In the Court of the Additional Subordinate Judge at Nellore.

E. A. No. 364 of 1946.

O. S. No. 181 of 1946

Between,

రామేగుంట నారాయణమ్మ - పిటీషనరు. (D. H.)

and

పొట్లపెనుగొండ కృష్ణ—రెస్పాండెంటు (8వ ప్రతివాది.)

రెస్పాండెంటుకు నోటీసు:—

పిటీషనరువల్ల ఈ డిక్రీరాశిలోకి చెల్లగా జప్తి చేయబడిన యీ నెంబరులోకి తెప్పించబడి కోర్టు డిపాజిటులో ఉండే మీ తాలూకా రు 1000-0-0 లు చెక్కు యిప్పించమనికోరి పై పిటీషను పెట్టుకొని యున్నది గనుక. అందుకు మీకేమైనా ఆక్షేపణ యున్నయెడల తే 24-2-48 పగలు పది గంటలకు కోర్టులో తెలుపుకోవలెను. లేనియెడల పిటీషను మీ పరోక్షములో తీర్మానించబడును.

టి. రామయ్య,
పిటీషనరు అడ్వొకేటు.

పిల్లవాడు తప్పిపోయాడు

నా కుమారుడు సుందరరామిరెడ్డి 14 సం॥ వయస్సు. చామన చాయ, అక్కడక్కడ చెంపలు వుంటాయి. ఎడమకణతదగ్గర మచ్చ వున్నది. ఉన్మాదావస్థలో 7 రోజులనాడు తప్పించుకపోయాడు. ఆచూకీ తెలిసినవారు యీక్రిందివారికి తెలుప ప్రార్థన.

కావులూరు సుబ్బరామిరెడ్డి.
వరిగొండ. తోటపల్లిగూడూరు పోష్టు
నెల్లూరు తాలూకా.

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.

జమీన్ రైతు

సంవత్సరం చందా	రు 6-0-0 లు
విడిప్రతి	0-2-0

బాపూజీ మృతికి దుఃఖాబ్ధిలో ● మునిగిన గ్రామసీమలు ●

పొదిలి

జనవరి 31 తేది అన్ని దుకాణాలు, కాఫీహోటళ్ళు మూసివేయబడినవి. మధ్యాహ్నం 2-30 గం॥కు స్థానికకాంగ్రెసువారు పున్నతపాఠశాలలో కొత్తపట్నంవెళ్ళి సముద్రస్నానంచేసి రాత్రి గం॥ 9 లకు వచ్చినారు. గాంధీగారికి ప్రియతమమైన రామధున్ పాడబడెను.

వెంకటగిరి

గాంధీ మరణవార్త తెలియగనే ప్రజలందరు ఎక్కడవేరి దిన్నభ్రమచెందినది యేర్పాటువారినగు తోడున గారా అపివేయబడినవి. 31 తేది నగరమంతటా హర్తాళ జరిగినది. సాయంత్రం తాలూకాకాంగ్రెసు వారి యాజమాన్యమున గాంధీమహాత్ముని పటముతో ప్రజలందరు కైవల్యానదీతీరమునకు వూరేగింపుగా వెళ్ళి అచట స్నానముచేసిరి. గీతాపారాయణములు, భజనలు జరిగినవి. గాంధీమందిరము కట్టుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

గుండెమడకల

మహాత్ముని స్మారకసభ ఫిబ్రవరి 2 వ రాత్రి 8 గం॥కు శ్రీ సీతారామ గ్రంధాలయ భవనమున గ్రామపంచాయితీబోర్డు ప్రెసిడెంటు పీమల వెంకటరెడ్డిగారి అధ్యక్షతన జరిగెను. మహాత్ముని జీవిత విశేషములగూర్చి పలువురు వుపన్యసించిరి. సభ్యులెల్లరు 10 నిమిషములు ఆయన ఆత్మశాంతికై ధ్యానించినపిదప సభముగిసెను.

వరగలి

5 తేది గూడూరు తాలూకా వరగలిగ్రామములో మహాత్మాగాంధిగారి అకాల దుర్మరణమునకు సానుభూతి తెలుపుచూ భారత లక్ష్మీసంఘమువారు సమావేశమై తీర్మానముచేసిరి.

పూసపాడు

కావల్లతాలూకా పూసపాడుగ్రామ కాంగ్రెసువారి యాజమాన్యాన బాపూజీ అకాలమరణమునకు సంతాపం తెలుపుచూ సభజరిగినది. యార్లగడ్డ హనుమయ్యగారు ఆయన జీవితమునుగురించి వుపన్యసించిరి ఈసమయములో ప్రభుత్వవారు తీసుకొనుచున్న అవసరచర్యలను సమర్థిస్తూ అభివృద్ధివిరోధకుల చర్యలను ఖండిస్తూ తీర్మానములుచేసిరి.

సర్వేపల్లి

4 తేది ఈగ్రామములో గాంధిమహాత్ముని స్మారకసభజరిగెను. పరమేశ్వరుని సాన్నిధ్యమునుండి భారతీయుల నెల రక్షించుచుండవలెనని ప్రార్థిస్తూ తీర్మానముచేసిరి.

రామాపురం

జనవరి 31 తేది గ్రామకాంగ్రెసు సంఘంవారు నరకుల సుబ్బరాయుడుగారి అధ్యక్షతను సమావేశమై గాంధిమహాత్ముని మరణవార్తకు సంతాపం ప్రకటిస్తూ వారి ఆత్మకుశాంతి భగవంతుడు ప్రసాదించుగాకయని ప్రార్థించిరి.

కందుకూరు

కందుకూరు ప్రాథమికోపాధ్యాయ సంఘం తన నిధినుండి మహాత్మునిపేర ఒక గ్రంథాలయము స్థాపింప నిశ్చయించినది.

బొర్రెపాళెం

గ్రామకాంగ్రెసు ఆధ్వర్యాన బాపూజీ చిత్రపటముతో విచారసూచకముగ గ్రామమంతయు పూజలతో వూరేగింపు జరిగినది. మధ్యాహ్నమున శ్రీయుత సంగరాజు అధ్యక్షతన బోర్డుస్కూలు ఆవరణలో సభజరిగెను. గాంధీజీ స్మారకచిహ్నంగా ఏదైనా సోకకార్యము చేయుటకు మరల సమావేశమగుటకు నిశ్చయించిరి.

సూళ్ళూరుపేట

గాంధిమహాత్ముని మరణవార్త తెలియగనేక్షేత్రజనులు దుఃఖోద్వేగంతో కన్నీరుమున్నీరుగానేడ్చిరి. ఇచ్చటి ఆర్. యస్. యస్. స్థానికుడు హైస్కూలు సైన్సు అధ్యాపకుడు జాగర్లపూడి చిదంబరం మహాత్ముని మరణవార్తను లెక్కించక విద్యార్థులను బలవంతపరిచి ప్రాక్టికల్ క్లాసు పెట్టుకున్నారని విద్యార్థులు మండిపడుచున్నారని యాగంటి రామలింగంగారు తెలియజేయుచున్నారు

ఆత్మకూరు

మహాత్ముని నిర్యాణవార్త తెలియగనే ప్రజలందరు దిమ్మెరపోయి నైరాశ్యంతో విశ్రాంతపోయిరి. ఆత్మకూరు గ్రామకాంగ్రెసు కమిటీ యాజమాన్యమున 31 తేది జరిగిన బహిరంగసభలో మహాత్ముని ఆత్మకు శాంతికలుగుగాకయని భగవంతుని వేడుచూ ప్రార్థనలు జరిపిరి.

చెన్నూరు

మహాత్మాగాంధి అస్తమయమునకై చింతిల్లుచు ఆయన ఆత్మశాంతికి దైవమును ప్రార్థించుటకు చెన్నూరులో రామమందిరమున జనవరి 31 వ సభ జరిగెను. శ్రీ రామశేషయ్యగారు అధ్యక్షతవహించిరి పలువురు ఆయన జీవితవిశేషములగురించి వుపన్యసించిరి.

కోట

జనవరి 31 వ కోటప్రజలందరు గాంధీ చిత్రపటమువెంబడి ప్రశాంతముగ నడచుచు వుత్సవము జరిపిరి. ఫిబ్రవరి 1 తేది సాయంత్రం నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి అధ్యక్షతన స్మారకసభ జరుపబడెను. ఆనం సుబ్బరామిరెడ్డి గారుపన్యసించిరి కోటలోని తూర్పువీధికి గాంధీవీధియనియు, హోప్ కల్వరల్ సెంటరుకు గాంధీజీ సెంటరుఅనియు పేర్లు పెట్టవలయుననియు నిశ్చయించిరి.

బాపూజీ అడుగుజాడల్లో నడుస్తాం

నెల్లూరు జిల్లాకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రావిపాటి మహానంద, కొండా చంచయ్య, రావూరు సుబ్బయ్యగారలు యీనెల 1, 2, 3, 4 తేదీలు అప్పలమంద, కల్లూరు, నాయుడుపాళెం, కాశీపురం, నందారపురం వగైరా గ్రామాదులు సంచరించి పూజ్య బాపూజీ అంత్యసందేశాన్ని అందించి, మహాత్ముని అడుగుజాడల్లో నడువవలసినదిగా ప్రజలకోరిరి. ప్రతిచోట ప్రజలు విషాదహృదయంతో, కన్నీరుకార్చుతూ బాపూజీ సిద్ధాంతాల ఆచరించుటకు ప్రతినబూనిరి.

అశ్రుకణములు

●

సకల పూజ్యులలో దైవ శాంతిదూత
అహింస మత పుష్పముల దైవతార్చసేయు
ప్రేమ పూజారి, భారతపిత మహాత్ము
డంతరించెనే; తుఫిలిలోన హత్యవలన;

ప్రళయదారుణు దళిల్లునే
శిరముపైఁబడ్డ ట్లకస్మాత్తుగా
గొంతుమల్లాగిన దైలుబందివలె
మాగుండెల్ గుబేలన్న వా
వరుకల్ వీనుల ముట్టుకై కగుల
అయ్యో! ఎట్టి దుర్వార్త, మా
తలపై మోయఁగరాని మోత,
యిది తారా! స్వర్గమునా తేంతే?

అస్తమించినది నేఁడా సేతు హిమశైల
శేకీ త్రమగు సౌఖ్య దివ్యతార
భగ్నమన్నదినేఁడు భారత జనయిత్రి
కరపెంచుకొన్న బంగారుపంట.
చెదిరి గల్లున క్రిందఁబడిన దుర్వకాంత
కలికి పావటమేఁడి కనకభూష.
మూగపోయినది దూఢున భక్తకరాన
వినదింత శాంతి మాణిక్యవీణ.

సమునకోటికి మకుటాయ మానమవయి
దేశమున నవ్యచైతన్య దీపమిడిన
పుణ్యపినుఁ జేతులారఁ గోల్పోవుకతన
పూర్ణ పాతకి! యిలా లో పూద్చుకొల్లు?
స్వైదార్యకుకూలంబు సన్నిధికిచ్చ
మొలచాల్పితివిపీవు ముదుకపంచ.
అధికారదండంబు ననహోయుటకొనంగి
ఊతగొంటివి నీవు చేతికఱ్ఱ.
ఆనందపాయస మందఁటీకినిటంచి
కావించితివి నీవు కటికవస్తు
ఆరుణదుర్గపు మార్గమును యోధులకుఁజూపి
కోరుకొంటివి నీవు పూరియిల్లు.
అట్టి త్యాగమూర్తి నాత్మబంధుని విన్నా
కాల్చఁడాఁటి తెప్ప గాల్చినట్లు
బూనిచేసి, పాపుకోరానిపాపంబు
పురుముకొనియె భరతభూమియిపుడు.

కలదొ, లేదో? యిట్టి వెంతేనివకాంబు
హిందూపతీ గర్భ కందరమున.
అలవడునో, లేదొ? ఆ మహత్తరశక్తి
భావి భారతి స్తన్య పానమందు.
జనియించునో, లేదొ జరుగనున్న యుగాల
హిందు ముస్లిములకు నేకసఖుడు.
అవతరించునొ, లేదొ? అనరశైలనియించు
మమునేల జనకుండు మటియొకండు.

కట్టుకొన్నాము వీరకంకణము నేఁడె
పిడుకోరిక పైరు పండించువఱకు.
శాశ్వతంబుగ నీయాత్మ శాంతిఁబొంది
విరుసుఁగావుత! మా పుణ్య ధరణిమీఁద.

—ఉండేల మాలకొండారెడ్డి.

ఆంధ్రప్రజా నాట్య మండలివారి

మా భూమి

తెలంగాణా ప్రజల వీరోచిత పోరాటగాథ

17—2—1948 తేది రాత్రి 9½ గంటలకు — యిందుకూరుపేట

19—2—1948 „ „ — ఆత్మకూరు

21—2—1948 „ „ — చెన్నూరులలో ప్రదర్శింతురు

డైరెక్టరు: డా॥ రాజారావు — సూత్రక: మొహాజాదాన్.

రేట్లు: 3-0-0, 2-4-0, 1-2-0, 1-10-0

పెక్కుమంది కవులు - గాయకులు - మద్రాసుమంత్రుల పొగడ్తలందిన లక్షలాది ప్రజానీక మనసు ప్రదర్శనగిన్న ఆంధ్రప్రజల హృదయాల చలింపిన నాటకరాజము.

భారతజ్యోతి

ఓ జగన్నియంతా! పురుషోత్తమాఖ్య!
భారతజ్యోతియౌ గాంధీవర మునీంద్రు
పావనాత్మకు శాంతి సంప్రాప్తి కొరకు
అంజలి ఘటింతు మేమి సేయంగగలము?

హైందవయోగి పుంగవు దహార్నిశ లన్యహిత క్రియాకళా
నందితు, ధీశ్వరాంశ, సుగుణంబులకెంకి, యహింస ...
ముందుగబట్టి తాను మరిప్పట్టినయాత్మ మహాత్ముడట్టి వా
నిం దునుమాడిహంతకుడు నిద్యాన భగ్నన మందకుండెనే!

నీ వాక్యము వేదంబుగ
భావింతురు నీయనామ భజనము స్తోత్రం
గావింతుర నేటివారలు
భావితరమువారు నిన్నె పరదైవముగా

—దరిమడుగు కామయ్య.

రానున్న యుగాలకు గాంధీజీ ★ చరమ బహూకృతి ★

మహాత్ముని మరణంతో భారతాంతరిక్షంనుంచి ఒక మహాతేజస్సు నిష్క్రమించింది. ఒక మహావ్యక్తి ప్రస్థానమైనారు. దేశమంతా విషాదమేఘావృతమైంది. మహాత్ముని ఆత్మ పరంజ్యోతిలో లీనమై పోయింది

ఆయన జీవితమంతా సత్యాన్వేషణలో, సత్యసాధనలో గడిచిపోయింది. ఆయన తదనంతరం తనవారసులకు వదిలిపెట్టిన ఆస్తిఏమిటి?

తన స్వానుభూతిచేత నిర్దుష్టం పరిపక్వంచేసిన ఒకపద్ధతిని ఒక జీవనమార్గాన్ని విడిచివెళ్లారు. అందేత మనం ధన్యజీవులం. ఆపద్ధతిని ఆచరణలోపెట్టి ఆమార్గంలో పయనమైవెళ్ళడంవల్లనే ఆయనఆత్మకు మనం నిజమైనశాంతి చేకూర్చగలం.

ఆయనజీవితంలో సాధనాధ్యాయంద. ఆఫ్రికాలో ప్రారంభమైంది. తనపుణ్యదేశబీజాలను మొదట వరుసు చేయబడ్డ ద. ఆఫ్రికాగడ్డలో నాటారు. అక్కడనే ఆయన సత్యాహింసల రాజకీయాల్లో ప్రవేశపెట్టారు. ఆయనయొక్క అప్పటి కృషిఫలితమే సత్యాగ్రహ విధానం.

ఈ సత్యాగ్రహాన్ని మామూలు జానపద పరిభాషలో ఏమంటాం? సత్యంమీద అచంచల విశ్వాసం నిలిపి అహింసాయుతంగా పట్టుదలతో దుష్టశక్తిని ఎదుర్కోవడమే సత్యాగ్రహం. దుష్టత్వాన్ని మనం ద్వేషించాలేగాని దుష్టుని ద్వేషించము. ఆత్మశక్తి ద్వారా దుష్టునిలోగూడా హృదయపరివర్తనాన్ని గలిగించడానికి ప్రయత్నిస్తాము.

ద. ఆఫ్రికాలో తయారుచేయబడ్డ ఈ సత్యాగ్రహ యుద్ధం అందరికీ వుపకరించింది. ఈసాత్వికనిరోధం అంతకుముందర లేకపోలేదు. కాని రాజకీయాల్లో రాజ్యపద్ధతిలో ఒక ప్రబలసామ్రాజ్యశక్తిని నిర్జించడంలో బహుప్రీదంగా వుపయోగించ గలిగిన ఆదర్శ నేతాని మహాత్మాగాంధి. శాంతమూర్తి అయినటువంటి హిందువేమీ? యుద్ధోన్మాదియైనటువంటి శిఖ ఏమి? పార్వతేయుడైనటువంటి పఠానేమి? అందరూ ఆ ఈ ఆయుధమును వుపయోగించుటయందు శిక్షితులైరి. అందుచేతనే పశుబలము తన బలహీనత్వాన్ని అంగీకరించవలసివచ్చింది

యుద్ధానికి సత్యాగ్రహానికి పోలికలు, భేదాలున్నాయి. రెండూ ప్రత్యక్షచర్యలే. రెండూ నిర్ణీత లక్ష్యాలున్నవే. రెంటికి ధైర్యసాహసాలు, పట్టుదల ఓరిమికావాలి, రెండూ శత్రువునుక్కంగదీయ ప్రయత్నిస్తాయి. రెండ్లో మరణావశ్యకతవున్నది. కాని యుద్ధం పశుబలంవల్ల శత్రువును భౌతికంగా బాధించి లొంగదీస్తుంది. సత్యాగ్రహం మనిషిలో నిద్రింపైవున్న వుదారభావాలను అంతర్నిహితమైవున్న నైతిక అంకాల ప్రకాశంచేసి అతని హృదయంలో అంతరి కలిగిస్తుంది. మొదటిదానిఫలితం ద్వేషం-దారుణ మారణాలకు ఆధారభూతం. రెండోదాని ఫలితం ప్రేమ-లోకకళ్యాణానికి ఆధారం. యుద్ధం మనలోని మానవత్వాన్ని నశింపచేస్తుంది. సత్యాగ్రహం మనలో స్వభావసిద్ధమైన కోమలత్వాన్ని పరిశుద్ధంచేస్తుంది.

నేడు ప్రపంచమంతా దారితెన్నూలేక వెనకాడుతున్నది. ఒక ఘోరసంగ్రామం ప్రపంచాన్నంతా ఛిన్నాభిన్నం చేసిముగిసింది. కాని ఏకారణాలచేత, ఏవైరుధ్యాలచేత, ఏ మానవసామాజిక లోపాలచేత యుద్ధం వస్తున్నదో ఆకారణాలు అలాగేవున్నవి.

సామాజిక సామరస్యానికి లోకకళ్యాణానికి అడ్డంకాలేమున్నాయి?

ద. ఆఫ్రికాలో, అమెరికాలో ఇంకా ఇతర ప్రాంతాలలో రంగుభేదాలు, వర్ణవివక్షతలు నశించలేదు. అమెరికాలో నీగ్రోలహేయంగా చూడబడుతున్నారు. నీగ్రోకు చదువుకునేదానికి హక్కులేదు వోటింగుహక్కువున్నా దాన్ని వుపయోగించుకొనే హక్కులేదు. అమెరికాలో 'లించ్‌లా' సర్వసామాన్యం. శ్వేతులకోపానికి ఏనీగ్రోగురియైనాసరే అతనిని మూకలు చెట్టుకో, స్తంభానికో కట్టి కాల్చిపారివేయడమో వురితీయడమో జరుగుతుంది. ద. ఆఫ్రికాలోని భారతీయుల సంగతి మనకెరుగనిదికాదు.

ఇంకా ప్రపంచంలోని ఎన్నో ఇతరప్రాంతాలలో ఈ వర్ణవివక్షతలు అలాగేవున్నవి. ఆఖరకు క్రీడారంగంలో ఈ వివక్షతలు పోలేదు.

మనదేశంలో కులభేదాలకు తోడు మతభేదాలు. విస్తృతహిందూస్థాన్ స్థాపించవలెనని ఒకరు ప్రయత్నిస్తే మరొకరు విస్తృతఇస్లాం.

దీనికితోడు ఆర్థికవైరుధ్యాలున్నవి. పెట్టుబడిదారి సమాజంమనది. కార్మికులకు ధనపతులకు నిరంతరం వైరం. భూస్వాములకు కూలీలకు నంతతపోరాటం. యూరోపును ఇన్నిదినాలు పీడిస్తుండిన ఈ వైరుధ్యంమనల్నికూడా నేడు ఆవహించింది. మదేశం పాశ్చాత్య పారిశ్రామికతుల్లో పారిశ్రామికంగా అభ్యున్నతికి ఈ వైరుధ్యం ప్రబలమవుతున్నది.

సంస్కృతిభేదాలు అర్వాచీన ప్రాచీన తారతమ్యాలు యువక-వృద్ధస్పర్థలు, పురుష-స్త్రీకోర్కెలు ఇవంతావున్నవి. మానవసమాజ మనేపరికి ఇవంతా తప్పవు. అందరిఅభివృద్ధి ఒకటే తరహాలోలేదు. అందరి మేథస్సులు ఒకేఅవస్థలో వుండవు. కాబట్టి భేదాలమీద బదువునుంచి సామాన్యగుణాలను విస్మరించి పోరాడుకోవడం మనప్పదావం.

గాంధీజీ జీవితాన్నంతా ఒకటిగా చూచేవారు ఆయనకు అన్నిదృక్పథాల్లో ఐక్యసూత్రం గోచరిస్తుంది.

అమెరికాలో హోమ్స్ హెచ్చరించినట్లు మనం గాంధీనో - లేక పరమాణుబాంబును ఎన్నుకోవాలి. నేటందరిభావాలు శాంతివైపు మరలివున్నవికాబట్టి యుద్ధం అక్కర్లేదుకాబట్టి గాంధీసూత్రాలే ఆచరణ యోగ్యాలు.

బ్రిటిషవేదాంతి సి. ఇ. యం. జోద్‌గారుఅన్నట్లు రాష్ట్రాంతర్గత విభేదాలనుగాని అంతర్జాతీయ విభేదాలనుగాని నేటి దూటకపు డిప్లొమసినిమరచి సత్యాహింసలమీద గాంధీ ఆదర్శసూత్రాలపై పరిష్కరించుకోవడంమీదనే దేశ ప్రపంచక్షేమం ఆధారపడివున్నది.

గాంధీజీ మనకు సత్యాగ్రహాయుధాన్ని ప్రసాదించాడు. మనలోని విభేదాలవంతా ఈ ఆయుధం ద్వారానే సాత్వికంగానే పరిష్క... [illegible]

మనదేశంలో అశాంతి వ్యాప్తమైవున్నది. ఎక్కడజూచినా అసంతృప్తిప్రబలివున్నది. సర్వత్ర సామరస్య స్థాపనకు బాపూజీ ప్రసాదించిన సత్యాహింసలతోకూడిన మార్గము ననుసరించి విశ్వకల్యాణమునకు భారతదేశము హేతుభూతముకావాలి.

స్కూలు నూతనభవన ప్రారంభోత్సవం

జనవరి 24 తేది దర్శి తాలూకా జమ్మలమడక గ్రామ బోర్డు ఎలిమెంటరీస్కూలు నూతనభవన ప్రారంభోత్సవం శ్రీ ఎ. రామదాసు పంతులుగారి అధ్యక్షతన జరుపబడినది. దర్శిరేంజి స్కూళ్ళ డిప్యూటి ఇన్స్పెక్టరు యం. విశ్వప్రసాదుగారు భవనము తెరచిరి. ముంకర నారపరెడ్డిగారు తన భార్యపేర ఈ భవనముకట్టించి సత్కార్యమునకు పూనుకొన్నందుకు అధ్యక్షులు వారినభినందించిరి.

చెర్వు రిపేర్లు

కావలి తాలూకాలోని దాసరకొండ గ్రామవాసులు పిల్ల వసతి సరిగాలేనందున చాల అవస్థల నెదుర్కొన్నారు. ఇచ్చట రెండు చెరువులుకలవు. వీని మీద ఆధారపడి 600 ఎకరములు సాగు అగుచున్నవి. ఈరెండు చెర్వుల రిపేర్లు చేయించి వారి కష్టముల బాపమని అగ్రామరైతు సంఘమువారు ప్రభుత్వమునకోరుతు జనవరి 22 తేది తీర్మానించిరి.

శిస్తుతగ్గుదల ఉద్యోగి

వెంకటగిరి ఎస్టేటు శిస్తుతగ్గుదల ఉద్యోగి జి. రామమోహనుగారిని నియమించిరి. నెల్లూరు జిల్లాలోని యితర ఎస్టేట్లకు ఉత్తర ఆర్కాటు, చెంగల్పట్ జిల్లాలతో కలిపి ఆర్. ని. బోసుగారిని నియమించిరి.

రాష్ట్రకిసాన్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఈనెల తే 20 దిలో

గాంధీజీ నిర్యాణానంతర దేశ పరిస్థితులను, సత్యత్వం, నిధిసమూహ్య, జమీందారీ రైతాంగవిద్యాలయం, అగ్నివైశేషణ మొదలగు విషయముల చర్చించుటకై ఫిబ్రవరి 20 తేది బెజవాడ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు భవనములో ఆంధ్రరాష్ట్ర కిసాన్‌కాంగ్రెసు కార్యవర్గం జిల్లా అధ్యక్ష కార్యదర్శుల సంయుక్త సమావేశం జరుగునని ఆం రా కి. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్యగారు తెలియజేయుచున్నారు.

వెలిగండ్లఫిర్కా రైతుసభ

వెలిగండ్లఫిర్కా రైతుసభ తే 18-1-48 ది కనిగిరి తాలూకా తల్లెళ్ళపాడుగ్రామంలోను 25 తేది వెలిగండ్లగ్రామంలోను జరిగినవి. కిర్సనాయల్ కంట్రోలు రద్దుచేయమని, బండికమ్ములు మొదలగు యినుపసామగ్రి ప్రతిగ్రామానికి రైతుకాంగ్రెసు శిఫారసు మేరకు సరఫరాచేయించమని, తాలూకానుంచి మరియొక తాలూకాకు ధాన్యంరవాణా కంట్రోలు పూర్తిగా రద్దుచేయమని, వెలిగండ్లలో వెంటనే వ్యవసాయ డిమాన్‌స్ట్రేటరులాపీసు పెట్టించమని, పుప్పు పశువులకు సరియైనచెల్లకు విరివిగా దొరకునట్లు కోర్దవహించమని ప్రభుత్వమునుకోరుచూ తీర్మానించిరి.

మహాత్ముని యవతార సమాప్తి విచారం

	గు		
	ఉదయ లగ్నము		రా
కే	2-10-1869		ల / చ
		కు బు శు	ర

ఉదయ, 'సింహలగ్నాత్, విక్రమ, రాజ్యాధిపతియైన, శుక్రుడు, విక్రమ, ఉపచయస్థానంబులలో స్వక్షేత్రగతుడై ధనలాభేశ బుధ, కుజ, భాగ్యేశ, కుజ యుతమును, పంచమేశుడైన, గురువు, విశేషదృష్టిచేయుచుట, ప్రజ్ఞా, విజ్ఞానకారకుడైన, బుధుడు, దీప్తాంశ ఇత్యాది, బలాధిక్యతలవలన, ఆచంద్రార్కముంగు, ప్రఖ్యాతి, పూజ్యతలు ఉండును—(ఉదయ లగ్నఫలం)

అస్తమయ, కటకలగ్నాత్, మోక్షస్థాన, కుంభరాశిలో, తృతీయ వ్యయేశ, బుధ, కుజ,

	రా		
బు శు	అస్తమయ లగ్నము		ల / శ
ర	30-1-1948		కు
	గు	కే	చ

లాభేశ, శుక్రుడు, యున్నందున, పునరావృత్తిరహిత, శాశ్వత బ్రహ్మలోకప్రాప్తి తెల్పుచుంగియున్నది—(అస్తమయ లగ్నఫలం)

గోచారము

సూర్య, చంద్రలగ్న, సింహరాశిరిక్కా, వ్యయ శని జన్మకుజ, అష్టమ, గురువు, ఇత్యాది కారణములవలన ఆకస్మిక మరణము నకు అవకాశము కలిగియున్నది.

శ్లో॥ ద్వాదశాష్టమ జన్మస్థా శ్శనిరంగారకోగురుః
కుర్వంతి ప్రాణసందేహంస్థానభ్రంశంధనక్షయమ్

గాంధీజీ హత్యకు పివరయావం గ్వాలియర్ హిందూమహాసభ ఆఫీసులో జరిగిందని పాంతకుడుకు, అతని అనుయాయులు గ్వాలియరునుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారని చివరివార్త.

భారత భాగ్యవిధాత గాంధిమహాత్ముని సంస్మృతి నిమిత్తం ఢిల్లీకి గాంధీనగర్ అని పేరుమార్చాలని బీహారు హరిజనసేవాసంఘ కార్యదర్శి ఒకవిజ్ఞప్తి చేశారు.

ఇళ్లు అమ్మకం

నెల్లూరు దండువారివీధిలో నెం 182, 183 బరు మిద్దెయిళ్లు రెండును అమ్మబడును. మంచి సం సారాంకు అన్ని వసతులు వున్నవి. మంచి అవకాశము.

చొక్కలింగం మొదలియార్
30 దండువారివీధి - నెల్లూరు.

బంగళావిక్రయం

★

నెల్లూరు దర్గామిట్టలో ఇంగ్లీషుక్లబ్‌కు ప్రక్కన యుండు సర్కూట్ బంగళా అమ్మబడును.

కొనగోరువారు
Mr. M. R. A. అన్సారీ, అడ్వకేటు-నెల్లూరు,
గారితో మాట్లాడవచ్చును.

తేది మారింది

★

శ్రీ వెంకటేశ్వర చారిటీఫండు. యీ లాటరీ తే 30-1-48 ది న తీయబడునని చెప్పి యుంటిమి. సదరు తేదికు టిక్కెట్లు అర్రీ కానందున తే 5-3-48 దిన న తీయబడును.

రాపూరు సుబ్బయ్య,
కార్యదర్శి.

మాడల్‌లాడ్జి - మద్రాసు

బ్రాహ్మణ భోజనం - గదులు వేరువేర్లు - అన్ని సదుపాయాలేగాడు - ప్రత్యేక ఆదరాభిమానాలతో ఆహ్వానిస్తున్నాం. ఒకమాటు దయచేయండి.

వినేయుడు,
తన్నీరు నరసింహులుశెట్టి.
185, గోవిందప్పనాయక్‌వీధి - మద్రాసు.

పల్లెల్లో రేడియోలకు విండ్‌చార్జర్

—(o)—

పల్లెటూరి రేడియోలకు బ్యాటరీచార్జి చేయుటకు మంచివైన సాధనం "విండ్‌చార్జర్". మావద్ద అమ్మకమునకు సిద్ధంగావున్నవి. బ్యాటరీచార్జికోసం యికమీరు పూరూరు తిరుగవలసనవసరంలేదు.

శ్రీ రామాఎలెక్ట్రికల్‌వర్క్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు.

కావలి తాలూకా

ఇరిగేషన్ మహాసభ

15-2-48 తేది కావలిలో

మ॥ 2 గంటకు బోర్డుహైస్కూలున జరుగును.

అధ్యక్షులు : బెజవాడ రామచంద్రారెడ్డిగారు
ప్రారంభకులు : మంత్రి భక్తవత్సలంగారు
మంత్రి గోపాలరెడ్డిగారునూరావత్తురు
రైతులెల్లరు విచ్చేయవలెను.

నెల్లూరు జిల్లా కోర్టులో
O. P. No. 13 of 1948

వల్లపూరి శేషురామయ్య .... పిటిషనరు.

అమర రామకృష్ణయ్య - అమర వెంకటసుబ్బరావు మైనర్లు అయినందున వీరల ఆస్తికి తనను గార్డియనుగా యేర్పాటుచేయవలెనని కోరి యీపిటీషన్ పిటిషనరు దాఖలుచేసియున్నారు. ఆక్షేపణ గలవారు తే 28-2-48 దిన కోర్టుకుహాజరయి తెలుపుకొనవచ్చును.

వి. నరసింహమూర్తి,
పిటిషనరువకీలు.

మన ఇంట్లో దీపం ఆరిపోయింది

ఇక ఐక్యత లేకుంటే దేశం నాశనమవుతుంది

గూడూరులో ఆచార్య రంగాగారు

కాంగ్రెస్, సోదర సంస్థల సేవకులకిచ్చిన సందేశము.

—మా ప్రత్యేక విలేఖరి—

రఘుపతిరాఘవ రాజారాం
పతితపావన సీతారాం
ఈశ్వర్ అల్లా తేరేనాం
సబ్‌కో సన్మతి దే భగవాన్.

8 తేది ఉదయం మెయిల్లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్యరంగాగారు యిక్కడ విచ్చేశారు. వారివెంట ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డిగారును హరిజనసేవకులు పొట్టి శ్రీరాములుగారును వుండిరి. జిల్లా కాంగ్రెసువారు వారికి స్వాగతమిచ్చి అధ్యక్షులు వాన్నలూరు రాఘవరెడ్డిగారింట అతిథులకందరకు కాఫీ భోజనములు యేర్పాటుచేసిరి. కాఫీ అనంతరం పలువురు వారితో వ్యక్తివిషయములంగూర్చి మాట్లాడిరి.

ఉదయం 10 గంటలకు రాఘవరెడ్డిగారి కాంపౌండులో మైకాసం పేటలో కాంగ్రెసు, సోదరసంస్థల సేవకుల సమావేశం జరిగింది. సమావేశానికి జిల్లాలోని మూలమూలలనుండి గూడ కాంగ్రెసు సేవకులు 300 మందికిపైగా వచ్చారు. కటికనేని కల్యాణరావు, బెజవాడ వెంకటనారాయణరెడ్డి, కె. యల్. నారాయణరావు, ఎ. సి. సుబ్బారెడ్డి, కాకు మల్లరామిరెడ్డి, బత్తెన రామకృష్ణారెడ్డి మున్నగువారలంతా వీరిలోవుండిరి. జిల్లాకాంగ్రెసు కార్యదర్శి మహానందిగారు కార్యక్రమమున్నంతా నడిపిరి.

రంగాగారు సందేశాన్ని యిచ్చుటకు పూర్వం గాంధిగారి మరణపాతకానికి వంగా కొంతసేపు అందరూ నిలబడి మౌనమువహించిరి. ప్రార్థనానంతరం రంగాగారు తనసందేశమునిట్లు ప్రవచించిరి.

ప్రస్తుతం దేశం కష్టాల్లో, దుర్దినాలలో మునిగివున్నది. ఇట్లా వుండటం గాంధిగారికి యిష్టంలేదు. వీటి నివారణకోసం వారికోరిక. వారు కోరికనుంచి నప్పటినుండి 20 రేట్లుగా సఫలమయ్యేట్టు మనం ప్రయత్నించాలి.

కృష్ణుడు ఉపదేశించిపోయిన భగవద్గీతను మనం ఆచరణలో పెట్టనందున దౌర్భాగ్యం చేకూరింది. బౌద్ధులు పోయారు. తర్వాత చారిత్రాత్మకాలన్నీ దివ్యల్లో పడిపోయినవి. ప్రజలందాక్యంగా రాముడు యేలిపోయాడు. మనం ప్రజలను లెక్కచేయకపోయినందున దాస్యంలో పడిపోయాము. అందువల్ల గాంధిగారుచెప్పింది మనం చేయలేకపోతే ముందులోటల్లో మనం చెడిపోరాము.

కావున మనం ఏమిచేయాలి?

ఇతరదేశాల్లో పార్టీలు, వాటిధ్యేయాలను అనుసరించకపోతే దిసిప్లినరీచర్య తీసుకుంటారు. అలాగే గాంధీగారుగూడా దేశంలో చాలమంది ప్రవర్తన సరిగలేదని తోచినపుడు తన ఉపవాసవ్రత ఆయుధాన్ని ప్రయోగించేవారు. మనలోమనం - మత సామరస్యంలేక మెలగుచుంటే తన స్వంతమార్గాలను అనుసరించి యితరుల హృదయాలు కరిగిపోయేట్లు చేసేవారు. వారి ఆయుధప్రయోగంతో ఢిల్లీలోగూడ మతసఖ్యత కుదిరిపోయింది. కాని గూడూరులో మన ధర్మాన్ని వెరవేర్చలేకపోయామనే నా నమ్మకం నేను విచారించాను. మనప్రయత్నం పూర్తిగా చేయలేదు. కనుక ఆర్. యస్. యస్. లాటిసంఘాలుగ్రంథి అంతు కాంగ్రెసు అవతరించవలసి వచ్చింది.



మహమ్మదీయుల ఐక్యతకోసం మహాత్ముడు మహమ్మదాలీ ఇంట్లో 21 రోజులుఉపవాసముండి కృషిచేశారు. హరిజనులకోసం 1933లో కాంగ్రెసు సేవకులను శాసించేందుకు పూనాయందు 21 రోజుల ఉపవాసంచేశారు. ఈమాదిరి మనలను ఐక్యపరచటానికి కృషిచేస్తూ ఇప్పటికి యింతమాత్రం తయారుచేశారు.

మనం బలహీనమగుతుంటే యెప్పటికప్పుడు తెలుపుతుండేవారు. తుదిమాటగా : కాంగ్రెసు యితర పార్టీలతో పోటీపడటం గాగుంటుంది. ఎవరు ప్రజలకు సేవచేయగలిగిన వాళ్ళ విశ్వాసాన్ని పొందగలరో వారికే బలంచేకూరగలదని మనకు హెచ్చరిక చేశారు.

ఇకముందు మనచేతిలో వుండేదేమిటి అనాగరిక వర్తమానం - కొంపమునుగుతుంది. మనయింట్లో దీపం ఆరిపోయింది. ఇక ఐక్యతలేకుంటే చెడిపోతాము.

గాంధిగారు యితర భాద్యులవలె తన బోధనను ఆచరణలో పెట్టటానికి ఒక రాజకీయసంస్థను యేర్పాటుచేశారు.

స్వరాజ్యంకోసం బర్లండు 350 పెండ్లు పోరాడింది. ఫ్రెంచిప్రజలు వందలయేండ్లు పోరాడారు. అమెరికా వంగలవారే తెలియపున్నది. మనం 40 కోట్లమంది వుండే ప్రపంచంలోనే పెద్దదైన దేశం. దీనిసామ్యాన్ని పెకలించి తెలియకపారవేసిపోయాము. గాంధిగారు కావున్నే ఒక సుశిక్షితమైన రాజకీయసంస్థ మనకు కావాలి. అదే కాంగ్రెసు. దీనిమీదే మనం ఆధారపడితే ముందుకుపోగలం. అదే ఆయన 20 తేదిచెప్పిపోయింది. దేశంలో అన్ని బృందాలవారికి స్వరాజ్యం కావాలన్నారు. హిందూసభ ముస్లిములకు వారిదారులు మంచివికాదని చెప్పారు. కావున అందరికోసం పాటుబడే కాంగ్రెసుకే బలంచేకూర్చండి.

మనకు వచ్చివుండేది రాజకీయ స్వాతంత్ర్యమే. ఇక సాంఘిక - నైతిక స్వరాజ్యం సంపాదించుకోవాలి.

ఆయన యిష్టంలేకుండా యేప్రజానీకం బయటకురాదు. వారు పోయేముందు తుదిప్రజానీకను యిచ్చిపోయారు. ఇందులోగూడ నాంగలు చేరరాదాయిప్పుడు ఆయన చేరుగదాలని సెలవుదారంగా నడుమకుండే అంతా వృథాఅయిపోతుంది. కావున ఆయన మన అందరిహృదయాల్లోను వున్నట్లే నడుచుకోవాలి. ఆయనధ్వరణిలో మనంతరం తయారైతే అనేకమంది గాంధీలం తయారుకాగలము. మనలో కోపాలు, తాపాలు సరుదుకొని కాంగ్రెసునే బలపరుద్దాం.

అధికారం చేతికివస్తే స్వంతలాభంకోసం వినియోగించరాదు. అలాంటివారు ఆంధ్రదేశంలో కొందరున్నారని గాంధిగారికి తెలును. ఆవిషయమై గాంధిగారు మందలించారు. తప్పుచేయనివారు తమనిక్షేపాలు తీసి ఉపయోగించేసికోవచ్చు. కాంగ్రెసుసేవకుడన్న ఖ్యాతి వాళ్ళకు నిలిచిపోతుంది. కాంగ్రెసులోకి పెట్టుకోని అధికారులంపడకుపోయి వెట్టివెళ్ళి ప్రవర్తించరాదు. కావున మనలను మనం పరీక్షచేసికోని కాంగ్రెసుకో పిలబడుదాం.

గాంధిగారు మనలను తరిమే సంతోషపడ్డారు. ప్రేమిస్తే భయపడ్డాము - భూషిస్తే పారిపోయాము ఇప్పుడు అయ్యనలేరు. కాని అందరంకలిస్తే ఆయనవంటి పెద్దజ్యోతిని వెలిగించగలం.

ఇప్పుడు మనకు పెద్దపెద్దవచ్చి పడింది. యీపెద్దవలో పోటలనులభ్యంరదేనికొరి ఇరుకున్నట్లు కట్టుకున్నట్లుమాని నాయకులను వెతుక్కొనవలసివుట్లు చేయుచుంటాము. మనకు గాంధిగారు త్రిమూర్తులను తయారుచేసి యిచ్చిపోయారు. రాజేంద్రప్రసాదు, వల్లభాయిపటేలు, జవహర్‌లాల్ నెహ్రూ. ఈముగ్గురక్షించే మనం నడుచుకోవాలి. పిల్లముగ్గురూ విశ్వకర్మవలె. వీళ్లను మనం బలపరదాం. దీనింమ చేరవిస్తే మనంచెడిపోతాము దేశం నాశనమవుతుంది.

పాశ్చాత్యులవలె ముస్లిములను మనం ఎట్ల పంపివేయగలము? పోతేని కొందరైనా మనమధ్యనవుంటారుగదా? వారిని ఎంతకాలం మనం పంతయిస్తూ పంచమాంగదళంవలె కాపలాకాస్తుంటాం? కావున వారిని మనలో కలుపుకొనేందుకే ప్రయత్నించాలి.

కాంతిపరిరక్షయందు విశ్వాసముండే సేవకులను మనం తయారుచేస్తున్నాం. ఆర్. యస్. యస్. వంటి ప్రత్యేకదళాలు మనకవసరంలేదు.

గాంధిగారు కోరింది గ్రామస్వరాజ్యం. కావున గాంధిగారి ఆశయాలు సాధించాలంటే కాంగ్రెసులో చేరి, ఇతరసంబంధాలు తెంచుకొని, హృదయపూర్వకంగా ఒకరికొకరు సహకరించాలనే పట్టుదల పెట్టుకోవాలి. మన త్రిమూర్తులు ఏకమైననాయకత్వాన్ని మనకిస్తుండాలని దేవుని ప్రార్థిస్తూవుండాలి.

మన పెద్దవాళ్లను మరచిపోకుంటే మనజాతికెప్పుడూ నాశనంలేదు. రివాల్వరుగుండ్లకు ఎంతులన్నవుడుగూడ మించిపోవంతో రామనామాన్నే స్మరించారు మహాత్ముడు. ఆప్రార్థనలో ఎంతో బలం వుండివుండవలె. దాన్ని మనం గ్రహించుకుంటే మంచిది. ఆప్రార్థన్నే మనమూ చేసి కనుక గాంధిగారిని అనుసరిస్తామంటున్నాం.

కిసాన్ నాయకుని నిర్వేదం

ఆం. రా. కిసాన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గాడెపాటి వెంకటసుబ్బయ్యగారిలా వ్రాస్తున్నారు.

భారతదేశపు నేతలు అఖిల ప్రపంచానికి ప్రేమపాత్రుడు, ఆదర్శపురుషుడు, దైవసమానుడు, అహింసావాది, మానవాతీతుడు, దీనజనోద్ధారకుడు, సామ్యవాది, భారతస్వాతంత్ర్య సంపాదనజ్యోతి అయిన మహాత్మాజీ హత్యమాట వినినతోడనే, ప్రజానీకం నిర్వేదపడినది. ఇంతటి మాతృదర్శకుకారకుడయినవ్యక్తి ఒక హిందువుడే అయినప్పుడు, మతపిచ్చిగలవాడు, జాతీయవ్యతిరేకుడు, జాతీయవాదు లపై పాలించుచున్న హత్యకాండకు నాంది ప్రస్తావనే మహాత్మాజీ హత్యయేయని ఊహించవలసివున్నది. భారతభాగ్యవిధాతయగు మహర్షియునిట్లు యిట్టి దర్యమంచిన దుర్మార్గుని యేమిచేసిన ప్రయోజనమేమి? మన ప్రేమమయుడు, మనతండ్రిని మరల చూడలేముగదా? మరణమెప్పుడైన వున్నదే కాని ఏ దేశస్తులకైన తన జీవిత సర్వస్వము ధారపోసినో అజాతియుడే మహాత్ముని హత్యచేసినందుకు బాధపడవలసి వచ్చుచున్నది. బాపూజీ భౌతిక దేహం మనకదృశ్యం కాని మన హృదయాలలో చిరంజీవి. గాంధీజీ ఆదర్శాలు అమోఘమయినవి. ప్రపంచమంత అమోదించినవి. 28 వంసనుండి మహాత్మాజీ భారతదేశానికి చేసినసేవ అమోఘం. గాంధీజీ చిరంజీవిగా యుంటాడని ఆశించేవారం.

కాని దైవము అనివార్యము. భారతీయులు తండ్రిలేని పిల్లలవలె బాధపడవలసివున్నది. అందరికి ప్రేమపాత్రుడు గురూజీ అస్తమయ దుఃఖంలో మునిపేసింది. మనము చేయునదేమి, మన ఆదర్శమేమి?

ఎవరి శక్తికొలది వారు మహర్షియుని సందేశాలు అనుసరించుటయే. జాతీయ వ్యతిరేకశక్తులు మతదురహంకారుల ఏకంచేయుటకు దీక్షబూనుటయే ప్రతి భారతీయుని కర్తవ్యము. అప్పుడే మహాత్ముని ఆత్మకు శాంతి. గాంధీతత్వము వర్ధిల్లుగాక. మహాత్ముడు చిరంజీవి.

నె. జి. విద్యార్థి కాంగ్రెస్ మహాసభ

—(o)—

ఈనెల 21, 22 తేదులలో

నెల్లూరుజిల్లా విద్యార్థికాంగ్రెస్ మహాసభలు ఈ నెల 21, 22 తేదులలో కావలిలో జరుగును. పొట్టి శ్రీరాములుగారు, దుగ్గిరాల బలరామకృష్ణయ్య, పరిశీలించిరి. గోపాలరెడ్డిప్రభృతులు ఆహ్వానింపబడ్డారు. విద్యార్థిప్రతినిధులు ఎక్కువగా పాల్గొని మహాసభలను జయప్రదం చేయప్రార్థన.

—ఆహ్వానసంఘం.

కుష్ఠు ★ బొల్లి

గ్యారంటీ చికిత్స

తప్రికానుండి వాడబడుచున్నవి మా ఔషధ రాజములే !! లక్షలకొలది

డాక్టర్ యం. సుబ్బారెడ్డిగారికి

యం. డి., & హెచ్. ఎస్., ఎల్. సి. పి. ఎస్., గోపాలపురం.

అయ్యా!

మీ దగ్గర స్వేతకుష్టమునకు ఒకటిన్నర కొన్నాను. కొద్దికాలము ఉపయోగించినతర్వాత ఆ దారి ఆఫీసులో వచ్చిన నల్లగా మారినది. నేను చాల ఆరోగ్యముగా నున్నాను. గనుక మరియొక అదే క్రియ మందుల పంపాలని దయచేసి పంపవ ప్రార్థించుచున్నాను. పూర్తి వివరములతోటి క్రియలాభదాయకముగా పంపండి.

[సం] వి. ఆర్. శివరామశాస్త్రి,
వేలూరు — చిత్తూరుజిల్లా.

10 భాషలలో కేటలాగులు, యోగ్యతాపత్రములు
ఉచితము!

రెడ్డి & కో., (రిజిస్టర్డ్)

గోపాలపురము, తణుకు, తూర్పుగోదావరి జిల్లా.

బ్రాంచి ఆఫీసు : కావలివీధి — నెల్లూరు.

బాష్పాంజలి

(కొరవ)

భారతదేశ దాస్య వజ్ర బంధముల
తెగదెంచినవైని, స్వే
చ్ఛారమణీయ రాజ్యముగ నర్చిన
దోడు: మహాత్ము(డా దయా)
పీడి(తు)లైన గాంధి ఋషి విశ్వము
నర్వము విహ్వలింప(గా
దాడిని హత్యయొంగె, భరత
పత్రిక తెంకటి దుర్దినంబులో!

ఒకగంట్లమారి ఏకలి బంది బానలే
రమణీయ ధర్మ హర్మ్యముల(గా(గ,
ఓకిరింతలు తెచ్చు మూకంపు మెరుపులే
పవిత్ర దోపేత లోబవముగా(గ,
హార్రిక బిలాకి కఠోర గర్జనములే
యా శ్రిత సల్లాప వాక్యములుగా(గ.
కృపణాధికారి నిర్దిష్ట కర్మంబులే
యాత్మీయ విశ్వకృత్యములుగా(గ,

తమ్ములకు బావులకు గూడ లాలిలాలి
తెచ్చుకొన్న స్వరాజ్యంబు తివిరి యనుభ
వింపవేళకు నిటు మువ్వ మందులోనియె
భారతీయుల గాఢ దౌర్భాగ్యమేమొ!

కాలుబీకట్లు గ్రమ్మె నా కన్నెందనముల
బంత ఖండాంతరంబుల(గ్రిందుకొనియె
త్రెంచితంబయ్యె సాధువేశ పవిత్రవృత్తి
అల మహాత్మ మహాజ్యోతి మలిగిపోవ

పలిపె దృఢదీక్షతో వహింపా పత్రితంబు
అపరబుద్ధు(డు గాంధిమహాత్ము(డట్టి
బాపుజీ నాహరించె హింసా పిశాచి,
యిట్టి విపరీత ఘటనకు హేతువేమొ!

యూర్పు పడమరలైన హిందూ మహమ్మ
దీయులకు నైక్యమేది? సాధించుదేమి!
కాని పనిబూని, నిష్కామ కర్మయోగి,
బలి యొనర్చితె బంగారు వంటి బ్రతుకు!

నీవు సింహాచ, నౌఖాళి చిబుత పురుల
నీదు కర్తవ్యంబు నెఱిగి మన్నింతెగాని
యెఱుంగలేదయ్యె నీ సహోదరుల(దెన్ను
కాల్చి ప్రుంచిందె నత(దెంత పాతకుండో!

పలుకరించి, వంగి పాదమ్ములకు(మ్రొక్కి(
బోవుతె(ఱుగు జూచి మోపగించి,
గుండుపేల్చి నిన్ను(గూల్చినా(డెంత యెంత
ద్రోహచింత! యెంత క్రూరబుద్ధి!
మతకలహాలలో, మరణిమాన
మదంబును(దచ్చుడు
ర్మతులగు దొదర పతిజం మానవ
ముల్ మరలింప నల్పా నీ
జతనము సాగమన్న(కడసారి
పతిచుత్నముగా(గ మేను దు
ర్మ్మతి కెరచేసి స్వర్గమునకేగితి
వాక్యా మహాత్మ బాపుజీ
ఇటనైన మేలుకొని తా
త్విక దృష్టించొరని దావచేరముల ఖడివో
నొక లాగ్రిలె నడిచి నీ యా
శ్మరు శాంతింగూర్చు(గావుత బ్రహ్మయిల్లా

—దీపాల పిచ్చయ్యశాస్త్రి.

• • •

నిరతాన్నదానంబు, వేచేసి బలిచర్రి
పత్తి ప్రాణము పొట్టి బానసికిరె,
నిడురా హారములను, నే మానిలత్మంబు,
దన్నమాటకు ప్రాణ మప్పగించె
అన్నలిత బ్రహ్మచారియా కృష్ణుడు
దోయ కోలతే చనిపోయెగాదె
హిందు ముస్లిములకు హితవు గర్పెదిగాంధి
మహారాష్ట్రీదేలో మరియువలసె
గాన ధర్మము స్థాపించు కలిపురుషుడై
గాంధి యుగమును తేసియు, గౌరవముగ
పాకిస్థానుకు ధనమిచ్చి ప్రాణవిడిచె
కల్లవలె దేశముల నేను తెల్లబోయె.

—మహేశ్వరం వీరాచార్యులు.

• • •

ప్రాభ్యలంద మహాజ్యోతి
నిరత ప్రేమ జీవజ్యోతి
ప్రేమ వర్మాహింప జ్యోతి
అమరజ్యోతి నమామి!
స్వార్థవంతవి వశముచేసి
పాశ్చాత్యాముకు వ్యక్తినెప్పి
మేలుమరచి బొత- భారత
భాగ్యదాత, నమామి!
ప్రేమభాండము చేతబట్టి
పిలచి పిలచి మైత్రి సుధను
పంచుచును ప్రాణ(బు లిచ్చిన
పూజ్య బాపూ! నమామి!!

—మద్దెల సుబ్రహ్మణ్యం "నాగు"

• • •

చెక్కుచెదరని ధైర్యముతో. చిఱునవ్వువెల్లుగొందు
గాంధి నీమోమింక- గాంతుమెప్పుడు!
"సత్యమేజయమని. ఆగముపాటించు,
గాంధి నీమోమింక- గాంతుమెప్పుడు!
ధరణి "సహింపవలె- పరమధర్మం"బను.
గాంధి నీమోమింక- గాంతుమెప్పుడు!
అస్పృశ్యతమదావ, అధిక శ్రమలనొందు,
గాంధి నీమోమింక- గాంతుమెప్పుడు!
అఖిల దిష్ట బలముకోర్చి-యాంగ్లప్రభుల
శాంతి సమరంబుచేగెల్చి- హిందుదేశ
మునకు స్వాతంత్ర్యమిప్పించి- ముక్తిగొన్న
గాంధిమహాత్మ! నీమోము- గాంతుమెప్పుడు!

—సంగరాజు వెంకటార్రిమయ్య.

• • •

కలతబడినట్టి జీవుల కనికరించి,
హృదయమును తట్టి, ధైర్య నంపదలొసంగి,
కాచుకొని మమ్ము ప్రేమించు కన్నతండ్రి,
సంపి; యిపు రొట్టెచేతుల. నంగలార్చు
చున్న ప్రారబ్ధకర్మ జీవులము మేము.
కట్టకడపటనైన యుక్కుగడలాని
దగ్ధ హృదయాన నీమూర్తి దలచి వదలు,
"తర్పణంబుల" కన్నీటి ధారలివిగొ.
అర్పింతాతి కరమ్ములు అందుకొమ్ము-

—యల్. సూర్యనారాయణరావు

• • •

ఖండాంతరములలో కరుణామయుడవై
గణన కెక్కితివయా! గాంధితాత
దేశదేశంబులన్ దిరిగి స్వారాజ్యంపు
ఖని దెచ్చినావయా! గాంధితాత
పల్లెపల్లెలలోన చల్లగా బిడుగాడి,
కల్ల మాన్పితివయా! గాంధితాత
పేటపేటలలోన, నీటుగా మాటాడి
కరువు బాపితివయా! గాంధితాత.
బారు నీయట్టి పుణ్యాత్ము డవనియందు
పుట్టి పెరుగడు, మాకింక పూతచరిత
రెక్కలువిఱుచు గూటిలో చిక్కియున్న
పక్షిపిల్లల బ్రతుకయ్యె మాకు నకటా!

—పైడిపాటి మల్లయ్య

• • •

శతవృద్ధు, జారుమంద
స్మితు, మోహనగాత్రు, లోకసేవిత, సత్య
వ్రతుదెమ్మ గాల్చి చంపం
బ్రతియూనెనె! తెంపుకాల్ల పదరముతండ్రీ.

—శివారెడ్డి శేషారెడ్డి.

గేయం

గగన పథంబున గనలేవా!
నీతి పథంబున మనలేవా!,
సత్య అహింసల సాధనకై తన
అసువుల బాసిన అమరమూర్తిని
పావన భారత భవ్యచరితుని ॥గ॥
మానవసేవే మాధవ సేవను
మహా మాత్రిమును
ప్రబోధించిన దివ్యతేజమును ॥గ॥
మతముమేరిట మనుజ ధర్మమును
నీడి దరించెడి మానవాధముల
గర్హించెడి యాధీరచిత్తుని ॥గ॥
లోకములోనే పాపపు పనులను
చూడలేక యా పావనమూర్తి
పయనంబై పరలోకమేగెను. ॥గ॥

—శిలపరశెట్టి వీరభద్రం.

ప్రకటన

✻

ఆత్మకూరు తాలూకా చేజర్లగ్రామమజరా మడపల్లి గ్రామకాపురస్తురాలు గడ్డం మల్లయ్యభార్య పర్వతాలమ్మ వ్రాసి బహిర్గతం చేయుచున్న విషయవివరం.

ఇప్పటికి షుమారు గ్రమారు ద్రిందట నా పతిగారు వేమిరెడ్డి లింగారెడ్డి వారు పెలక్కొలుతువ్వారా కొంత ఆస్తి యిచ్చియున్నారు. అది నా స్వాధీనము లోనే యున్నది. నాభర్త గడ్డం మల్లయ్య షుమారు నాల్గుసంవత్సరములుగా నన్ను వదలిపెట్టి యున్నారు.

తే 3–2–48 ది రాత్రి నాభర్త గడ్డం మల్లయ్య, ఆయనతోగూడ వారావ అయిన పూనూరు వర్దాభిరెడ్డి కుమారుడు నరసారెడ్డి, నా పెద్దక్క అయిన పెనం దమ్మ, మరాఠి వెంగయ్య యీనలుగురు నన్నుకొట్టి మంచముపై కట్టివేసి నా ఆస్తివిషయమై యేదైన దస్తావేజు వ్రాయవలెనని బలాత్కారముగ వేలిముద్రలు తీసుకపోయినారు. నేను వరదు మడపల్లె గ్రామకాపురస్తుడు పూనూరు పెంచలురెడ్డి కుమారుడు తిరిపాలురెడ్డికి వ్రాయించియిచ్చియుండే దస్తావేజు తప్ప మరియెవ్వరికిగాని దస్తావేజులు ఏవిధముగాను వ్రాయించియిచ్చియుండలేదు. కాబట్టి వారు యేదైన దస్తావేజులు సృష్టించియున్నయెడల అట్టి దస్తావేజులు నన్ను ఏవిధంగాకూడ బద్ధపర్చజాలవు. అవి చెల్లజాలవు. యే విధమైన సృష్టనలైనప్పటికి చెల్లనేరవు.

యీ నిశాని

గడ్డం పర్వతాలమ్మ.

పసిపిల్లలకు

*

అజీర్ణము ముదిరి లివరుజబ్బులు వచ్చును. అవైన పాండువు, కామెర, వాపు, మొదలగు దారుణవ్యాధులు కల్గును. లివరువచ్చినతర్వాత అదిపోగొట్టుకొనుటకుమందులు వెదకుటకన్న బిడ్డల కజీర్ణము రాకుండ చేసికొనుటయే మంచిది, అందుకు

బాలసఖి

వాడుడు. ఇది అజీర్ణము, ఆకలి కాకుండుట మలబద్ధము, వీటివలన కలుగు బలుపు, జ్వరము మొదలగు వ్యాధుల బోగొట్టి, బిడ్డలకు మంచిఆగ్ని, ఉత్సాహము, ఆరోగ్యము, బలము నొసంగును. సీసా 2—0—0

సి. ఆర్. గోపాల్ బ్రదర్సు,

ట్రంకురోడ్డు :: :: నెల్లూరు.

శ్రీ శంకర రత్నపుష్పలేహ్యం
ఆంధ్రదేశమునందు మొదటినుండియు ప్రసిద్ధికెక్కినది.
శ్రీ శంకర ఫార్మసీ, రాజమండ్రి

పక్షవాతమునకు


PARALYSIS CURE (Regd)

మామందు ఆమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బాధనుండి మిమ్మల్ని విముక్తులంజేస్తుంది. చిరుబ పడనవసరంలేదు. వారంమందు రు. 7—0—0.

డాక్టరు బొమ్మా శేషయ్య

(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు

మేలైన పిలవక్కలతో తయారైన



ప్రఖ్యాతి చెందిన

లక్ష్మి సుగంధ వక్క పొడి

అన్నిచోట్ల దొరకును

లక్ష్మీ వీటిల్ నట్ వర్క్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

* వక్కపొడి హానిచేసిన ఋజువుపరుతును



ఉబ్బసానికి చికిత్సలం వ్యాధులకు పురోహిత్ వారి శ్వాసహరి సాటిలేని వైద్యాలు. ఉబ్బసవ్యాధిని తతణమే నివారించనే మందులంటా అల్లం ఆవి వ్యాధిని నిర్మూలించక లక్షణాలను అణిచిపెట్టి మరింత ముదిరేట్లు చేస్తాయి.

పురోహిత్ వారి శ్వాసహరి శాశ్వతంగా వ్యాధిని కుదురుస్తుంది - మీరు సుఖంగా నిద్రపోతారు. సుఖంగా భోజనంచేస్తారు. బాగా అరిగించుకుంటారు. శ్రమపడి ఆరోగ్యం బాగు పడుతుంది. మీ చికిత్సకులు లభిస్తారు. ఉబ్బసం శాశ్వతంగా తగ్గిపోతుంది.

రూ. 3–0–0, 5–12–0, 10–0–0 ధరలలో.


3, 6, 12 బొమ్మల సీసాలు లభ్యమౌతాయి కావలసినవారు ఇంగ్లీషులో జాబు వ్రాయాలి.

తయారుచేయువారు :

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ,

కొల్హాపూర్.

ఉబ్బసాన్ని పోగొట్టేందుకు డాక్టర్ల మంచి మందు శ్వాసహరి



పురోహిత్ శ్వాసహరి

DR. PUROHIT PHARMACY, KOLHAPUR

నెల్లూరులో దొరుకుచోట్లు:—

1 మెడికల్ అండ్ జనరల్ సప్లయింగ్ కంపెనీ.
2 కె. ఎన్. రావు అండ్ సన్సు.
3 యం. లోకనాథం అండ్ సన్సు.
4 సి. ఆర్. గోపాల్ బ్రదర్సు.

మనవి

ఆనందసుధ సమస్త వ్యాధులకు 8 డ్రా. సీసా రు 3—0—0.

*

ఆరోగ్యసుధ సమస్త వెగ వవాయు వ్యాధులకు మేహములకు 60 మాత్రలు రు 4—0—0.

*

స్త్రీసుధ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు 4—0—0.

*

Note:- మా 250 రకముల మందులను మా గ్రంథములను మావద్దను మా ఏజంట్ల అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును. డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి & సన్సు, రాజమండ్రి :: (M.S. M. RY.)

దండ ఎంత బాగుందో చూడే: ఎవరంగట్లోనమ్మా?



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు

పెద్దబజారు—నెల్లూరు.

జమీందారీశాసనాలు : వాటివిషయమై జరుగుచున్నకృషి

శిస్తుతగ్గుదలచట్టం జమీందారీలలో (ఇనాములలో గూడా) ప్రస్తుతము అమలులోవున్న అందవు శిస్తు రేట్లను ప్రొక్క రైత్వారీరేట్లకు సమానముగా తగ్గించుటకు చట్టము చేయబడినది. జనవరి 8 వ తేదీనవే గవర్నరు అనుమతిగూడా పొందినది.

ఈ చట్టాన్ని అమలుపరచుటకు స్పెషలాఫీసరు నెల్లూరును నియమించారు. ఆయన ఆఫీసు మద్రాసులో వుంటుంది. ఆయనక్రిందవుండి పనిచేయుటకు ఈక్రింది సహాయోద్యోగులను (డిప్టీకలెక్టరు గ్రేడు వారిని) నియమించారు. వీరికి కావలసినంత కాలము పనిచేయుటకు వీలుగా ఈక్రింద వివరంగ ఎస్టేట్లవారిగను, జిల్లాలవారిగను, ఏర్పాటు చేసినారు.

విజయనగరంఎస్టేటు

ఈఎస్టేటు పెద్దదిగావడంవల్ల దీనికి ప్రత్యేకంగా వి. వి. శెలా ఇరాకీగారిని నియమించారు. వీరాఫీసు విజయనగరంలో వుంటుంది.

విశాఖపట్టణంజిల్లా

ఈజిల్లాలోని ఇతర ఎస్టేట్లకు బొబ్బిలిఎస్టేటుకుచేర్చి డి. రవసింగ్‌గారిని నియమించారు. వీరాఫీసు శ్రీకాకుళంలో వుంటుంది.

తూర్పుగోదావరి

ఈజిల్లాలోని ఎస్టేట్లన్నిటికికలిపి ఏ. ఎల్. రాజయ్యనాయుడుగారిని నియమించారు. వీరాఫీసు కాకినాడలో వుంటుంది.

ప.గోదావరి, కృష్ణ

పశ్చిమగోదావరి కృష్ణ ఈ రెండుజిల్లాలోని ఎస్టేట్లకు కలిపి జి సింహాద్రిగారిని నియమించారు వీరియాఫీసు ఏలూరులో వుంటుంది.

వెంకటగిరి

నెల్లూరు, గుంటూరు జిల్లాలలోని వెంకటగిరి ఎస్టేటుకు జి. రామమోహనరావుగారిని నియమించారు. వీరాఫీసు నెల్లూరులో వుంటుంది. గుంటూరు జిల్లాలోని ఇతర ఎస్టేట్లకుగూడ వైవారి ఆధ్వర్యమే.

నెల్లూరు వగైరా

నెల్లూరుజిల్లాలోని వెంకటగిరి ఎస్టేటుగాక ఇతర ఎస్టేట్లకున్ను, ఉత్తరఆర్కాటు, చెంగల్పట్టుజిల్లాలలోని ఎస్టేట్లకున్ను కలిపి ఆర్. సి. జోసెఫ్‌గారిని నియమించారు. వీరాఫీసు మద్రాసులో వుంటుంది.

చిత్తూరుజిల్లా

ఈ జిల్లాలోని అన్నిఎస్టేట్లకుకలిపి జి. రామిరెడ్డిగారిని నియమించారు. వీరాఫీసు చిత్తూరులోవుంటుంది.

సేలంవ గైరా

సేలం, కోయంబత్తూరు, దక్షిణఆర్కాటు జిల్లాలలోని అన్నిఎస్టేట్లకుకలిపి ఆర్. ఆర్. విశ్వావసం గారిని నియమించారు. వీరాఫీసు సేలంలోవుంటుంది.

తిరునల్వేలివ గైరా

తిరునల్వేలి, తంజావూరు వగైరా యెస్టేట్లకు వి. రామచంద్రయ్యగారిని నియమించారు. వీరాఫీసు తిరునల్వేలిలో వుంటుంది.

తిరుచినాపల్లివ గైరా

తిరుచినాపల్లి, మదురజిల్లా యెస్టేట్లకు కలిపి జి. రత్నంగారిని నియమించారు. వీరాఫీసు మదురలో వుంటుంది.

రామనాడు

రామనాడు ఎస్టేటు పెద్దదిగాబట్టి దీనిని ప్రత్యేకంగా కుంచిం పాదంఅయ్యరుగారిని నియమించారు. వీరాఫీసు రామనాడులో వుంటుంది.

శివగంగావ గైరా

రామనాడుజిల్లాలోని యితర ఎస్టేట్లకు శివగంగ ఎస్టేటుకుచేరి మహమ్మద్ అబ్దుల్లాషరీఫ్‌గారినినియమించారు. వీరాఫీసు శివగంగలో వుంటుంది.

జమీన్‌రైతులకు సలహా

శిస్తుతగ్గుదలచట్టం విషయంలో రైతులకవసరమైన సలహాలిచ్చుటకు శిస్తుతగ్గుదల ఆఫీసరుతో సంప్రతించి సహకరించి రైతుకార్యములనెరవేర్చుటకు ఇదివరకు జమీన్‌రైతు సంఘములు లేనిచోట్ల ఒక్కొక్క ఎస్టేటుకుగాని లేక జిల్లాఅంతటికిగాని ప్రత్యేక జమీన్‌రైతుసంఘములేర్పరచి తగినకృషి చేయవలయును.

మరిన్నీ జమీందారీరద్దుబిల్లు సెలక్టుకమిటీకివేయబడివున్నది. ఎలాగా సెలక్టుకమిటీ రిపోర్టుతో మార్చిలో శాసనసభకువచ్చి త్వరలో చట్టముకాబోవుచున్నది. ఆ విషయంలోకూడా సంఘములు ప్రత్యేకంగా కృషిచేయవలసివున్నది. కావున జాగ్రత్తపడవలయునని హెచ్చరించుచున్నాము.

జమీందారీ రద్దుబిల్లు

జాయంటు సెలక్టు కమిటీనియామకం

జనవరి 30 తేదీన సమావేశమైన మద్రాసు శాసనసభలో రివెన్యూమంత్రి కళా వెంకటారావుగారు జాయంటు సెలక్టుకమిటీ 30 పేర్లను అనగా అసెంబ్లీనుండి 20 మంది సభ్యులు కౌన్సిలునుండి 10 మంది సభ్యులు మొత్తం 30 మంది సభ్యులపేర్లను ప్రకటించినారు.

కౌన్సిలు సభ్యులు

1 ప్రొ॥ ఓమందూరు పెదరామస్వామిరెడ్డి. 2. ఆహారమంత్రి టి. యస్. యస్. రాజన్ 3. వ్యవసాయమంత్రి కె. మాధవమీనన్ శాసనసభ్యులు 4. వనమూర్తి వీరభద్రస్వామి 5 ఆ త్మ కూ రు గోవిందాచార్యులు 6. యన్. రంగారెడ్డి 7. జయరామరెడ్డి 8. తప్పిసాహెబు 9. డా॥ ఏ లక్ష్మణస్వామి మొదలియారు 10 టి. యం. టి. కుమారస్వామి మొదలియారు గార్లున్ను.

అసెంబ్లీనుండి

1 రివెన్యూమంత్రి కళావెంకటారావు 2 హోంమంత్రి డా॥ సుబ్బరాయన్ 3 పబ్లిక్‌వర్క్సు మంత్రి భక్తవత్సలం. సభ్యులు:— 4 గద్దె సన్యాసిరావు 5 మల్లిపూడి పళ్ళంరాజు 6 అయ్యదేవర కాళేశ్వరరావు 7 బద్దెవోలు వెంకటనారాయణరెడ్డి 8 కల్లూరి సుబ్బరావు, 9 కే. ఏ. నాచియప్పగౌండరు 10 కే. రాజారాంనాయుడు 11 పాత రివెన్యూమంత్రి కే. ఆర్ కరంత 12 ఎస్. ఆర్. మాణిక్యంపిళ్ళ 13 దొరై రాజాపాండ్యన్ 14 ఎన్. ఎస్. వరదాచారి 15 మహబూబ్ అలీబేగ్ 16 బి. పోకర్ 17 కుమారరాజా ముత్తయ్యచెట్టి 18 వెంకటగిరిరాజా 19 పిఠాపురం రాజా 20 పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారలు.

• • •

ప్రకాశంగారిని ఈ సెలక్టు కమిటీలో వుంచమని రివెన్యూమంత్రిగారు కోరితే రానుందడంలేదన్నారట. రాను సెలక్టుకమిటీలోనుండి రైతుల కవసరమైన సలహాలిచ్చువుంటే తక్కినవారు వాటిని పాటించకుండపోవటానికి వీలుండేదికాదుగదా. అట్లా పాటించనప్పుడు ప్రజల్లో ప్రచారం చెయ్యడానికైనా వుపకరించేదికదా ఎందుకు తాను అంగీకరించలే పోయినారో దురూహ్యం!

ఇనాముల దృష్ట్యామూ త్రైమాసిక పీరు సెలక్టుకమిటీలో లేకుండడమే మంచిదనిగూడ అనుకోవటని వుంటుందేమో?

• • •

మొత్తానికి మంత్రివర్గానికి మెజారిటీవున్న జమీందారీ వర్గానికి ఎక్కువ ప్రాతినిధ్యం యివ్వబడిందని మా అభిప్రాయం. గాని మద్ది ఎన్నివంకలుబోయినా కావిడి యిల్లుచేరడం ప్రధానం తాకాసనం కాంపెన్సేషను విషయంలో వదియాపాయలు హెచ్చుతగ్గులయినా తక్కిన అన్ని విషయాలలో రైతుకు అనుకూలమార్గం చెడకుండా చూడవలె. ఈ విషయంలో రివెన్యూమంత్రిగారు ఎంత ఉదారంగా పనిచేస్తే అంత పేరుప్రఖ్యాతులు కాంగ్రెసు పక్షానికి విజయం ఈమంత్రివర్గానికి జోహారులు తటస్థిస్తవి. యిది మరచిపోవద్దని రివెన్యూమంత్రిగారిని మరి మరి కోరుచున్నాము.

—మా. వి.

కవితాగోష్ఠి

ఏలూరులో 28 తేది జరిగిన వేంకట్రామ అండ్‌కో ప్రొప్రయిటరగు శ్రీ యూవర వెంకట్రావుపంతులుగారి గృహమున శ్రీపానకృష్ణమూర్తిశాస్త్రిగారి అధ్యక్షతన కవితాగోష్ఠి జరిగెను. శ్రీ గరికెపాటి మల్లావధాని, మల్లయ్య. కందుకూరి సుబ్బారావుగారలు తమ రచనలు చదివిరి.

నెల్లూరు రీడింగ్‌రూమువారి

— పోటీ పందెములు —

టెన్నిస్ (సింగిల్సు, డబుల్సు), బిలియర్డ్సు, పింగ్ పాంగ్, చదరంగం, మరియు - కాంట్రాక్టు బ్రిడ్జిలలో తే 1-3-48 ది మొ॥ పోటీలు జరుగును రుసుములు తే 23-2-48 ది లోపల చేరవలెను వివరములకు :

యం. వి. డి. కె. ప్రసాద్. సెక్రటరి.

ఆంధ్ర మిలిటరి భోజనశాల

(588, సుబేదారుపేట, నెల్లూరు)

రైల్వేస్టేషనుకు సమీపం —

పాతబియ్యపు భోజనం —

పరిశుభ్రమైన ఏర్పాట్లు —

పడుకొను వసతులు గూడా —

★ ప్రతి ఆదివారము కోడి పలావ్ —

పెద్దిరెడ్డి రామిరెడ్డి, ప్రొప్రయిటరు.

కుష్టు ★ బొల్లి

వగయిరా మేహవ్యాధులు, సెగ, సవాయి, వ్యాధులకు గ్యారంటీ చికిత్స. వెంటనే క్యాటలాగుకు వ్రాయుడు.

జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. వి. రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు).

గోపాలపురం తూర్పుగోదావరిజిల్లా, (వయా) తణుకు.

ఆంధ్రలోవిడుదల — ★

ఫిబ్రవరి 20 తేది ★

చత్రపతివారి

మహోజ్వల తెలుగు చిత్రరాజం

రాధిక



కాకినాడ
రాజమండ్రి
బెజవాడ
గుంటూరు
తెనాలి
ఏలూరు
బందరు
బళ్లారి
కర్నూలు

★

డైరెక్టరు సదాశివరావు

బాలసరస్వతి
కోటిరత్నం
సుందరమ్మ

— తారాగణం —

సర్వోత్తమరావు
రఘురామయ్య
రామకృష్ణశాస్త్రి

పంపిణీ:—

చత్రపతి పిక్చర్సు (మద్రాసు) లిమిటెడ్

4 అర్మేనియన్ వీధి.

మద్రాసు.

చమేరియా రిలీజు

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Dandavari St. & 99 Thipparajuvari St, Nellore.